

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 308 • పేజీలు : 8 • బుధవారం 31 జూలై 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

"పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే కేరళలోని వయనాడ్ జిల్లా... ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి. బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిధిలాల కింద అసువులుబాశాయి. అర్ధరాత్రి చిమ్మచీకట్లో కొండచరియలు, బురద విరుచుకుపడటంతో వయనాడ్ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలామంది బాధితులు. శిధిలాల కింద నుంచి తమ ఆత్మీయులకు ఫోన్లు చేసి ప్రాణాలు కాపాడాలని ప్రాధేయపడ్డారు.వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురమ్మల ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు మరో 116 మంది గాయాలు 93 మంది మృతిచెందారు"





# వయనాడ్ విలయం

- వయనాడ్ విలయంలో పెరుగుతున్న మృతులు
- 93కి చేరిన వయనాడ్ మృతుల సంఖ్య
- బాధితులకు సమీప ఆస్పత్రుల్లో చికిత్స
- సహాయక చర్యలకు అడ్డంకిగా వర్షాలు
- వయనాడ్‌లో విలయం.. రంగంలోకి దిగిన ఆర్మీ
- హెలికాప్టర్లతో సాయంతో కొనసాగుతున్న సహాయక చర్యలు

కేరళ,జూలై 30 : కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 93 దాటింది. రాష్ట్రంలో కేవలం 24 గంటల్లో 372 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ విలయంలో 93 మంది జలసమాధి మిగతా 7లో

## వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన

- తక్షణం సహాయచర్యలపై లోక్‌సభలో ప్రస్తావన
అదనపు పరిహారం అందించాలని వినతి



7లో

## వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

- మృతుల కుటుంబాలకు 2 లక్షల పరిహారం



7లో

# గిరిజనులకు వైద్యం అందాలి



- దారుణంగా జీవన ప్రమాణాలు
- గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు
- గర్భిణి వసతి గృహాలు అందుబాటులోకి రావాలి
- ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలు చురుకుగా పనిచేయాలి
- గిరిజన సంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి, జూలై 30 (ఆంధ్రపత్రిక): గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపిం చకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం మిగతా 7లో

## గడువు పెంచడం లేదు!

- నేటితో ముగియనున్న ఐటి రిటర్న్స్
- దాఖలు చేయకుంటే జరిమానాలు తప్పవు




న్యూఢిల్లీ,జూలై 30 : ఆదాయపు పన్ను చెల్లింపుదారులు రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు జులై 31 బుధవారంతో ముగియనుంది. ఇప్పటికైతే పొడిగించే సూచనలేవీ కనిపించడం లేదు. గతేడాది కూడా ఇలాగే పొడిగించలేదు. గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో చెల్లించే మిగతా 7లో

## శ్రీశైలంలోకి భారీగా వరదనీరు



- మరో రెండు గేట్లు ఎత్తిన అధికారులు

శ్రీశైలం,జూలై 30 (ఆంధ్రపత్రిక): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సోమవారం 3 గేట్లను 10 మీటర్ల మేర ఎత్తి.. నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు.. తాజాగా మరో రెండు గేట్లను ఎత్తారు. దీంతో మొత్తం 5 గేట్ల ద్వారా నీరు దిగువన ఉన్న నాగార్జున సాగర్‌వైపు ప్రవహిస్తోంది. మరోవైపు మిగతా 7లో

## పెన్షన్ల జాప్యంపై సుప్రీం ఆగ్రహం

- కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధింపు



న్యూఢిల్లీ,జూలై 30 : పెన్షన్ల జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై మిగతా 7లో

## బాధితులకు అండగా ఉంటాం

- కన్నీళ్ల కడగళ్ల బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం
- కష్టాల కబంధహస్తాల్లో ఉన్నవాళ్లకు అపన్న హస్తం
- పేదోడికి వెన్నుదన్నుగా సమస్యలపై వినతుల శ్రీకారం
- ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు..
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి,జూలై 30 (ఆంధ్రపత్రిక): కన్నీళ్ల కడగళ్లు నిండినోళ్లకు తోడుగా... కష్టాల కబంధ హస్తాల్లో ఉన్నవాళ్లకు అండగా.. పేదోడికి వెన్నుదన్నుగా... కూటమి ప్రభుత్వం గెలిచిన రోజు నుండే ప్రజా ప్రయోజనకరమైన నిర్ణయా లతో ముందుకు వెళుతోంది. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అధికారం చేపట్టిన మొదటిరోజే ఐదు సంతకాలు పెట్టిన సీఎం చంద్రబాబు. రూ. 7 వేలు ఇళ్లకు తెచ్చి ఇచ్చి అవ్వతాతల మోములో ఆనంద నవ్వులు మిగతా 7లో

## విపక్షాలది తప్పుడు ప్రచారం



- బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు..
- అయినంత మాత్రాన విస్మరించినట్లు కాదు: నిర్మలాసీతారామన్

7లో

## గన్నవరంలో వైసిపి కార్యకర్తల హంగామా..

- బెంగళూరు నుంచి విజయవాడ చేరుకున్న జగన్
- జగన్‌కు స్వాగతం పలికేందుకు వచ్చి కార్యకర్తలు రచ్చ రచ్చ..



అమరావతి,జూలై 30 (ఆంధ్రపత్రిక): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆయన సతీమణి భారతి బెంగళూరు పర్యటన ముగించుకుని మంగళవారం నాడు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. వైసీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు మిగతా 7లో

## సర్వే రాళ్లపై బొమ్మలా..



- సమాధులపై ఫొటోల్లా.. సర్వే రాళ్లపై జగన్ చిత్రాలు..
- పొలం హక్కు పుస్తకాలపై జగన్ బొమ్మ పెడితే ఊరుకోం..
- ప్రజల సొమ్ము రూ.650 కోట్లు వృథా
- మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు

అమరావతి, జూలై 30 (ఆంధ్రపత్రిక): రైతుల పొలాల్లో సర్వే రాళ్లపై జగన్ తన ఫొటోలు వేయించారని మంత్రి అచ్చెన్నాయుడు మిగతా 7లో

## జగన్‌కు ప్రతిపక్ష హోదాపై విచారణ

- జగన్‌కు ప్రతిపక్ష హోదాపై హైకోర్టు కీలక ఆదేశాలు
- మూడు వారాలకు వాయిదా వేసిన ఏపి హైకోర్టు
- వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శికి నోటీసులు జారీ
- ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శులకు జగన్ లేఖలు



అమరావతి, జూలై 30 (ఆంధ్రపత్రిక): ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత 11 సీట్లకే పరిమితమైన వైసీపీ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ఎన్డీయే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిరాకరిస్తోందని ఆరోపిస్తోంది. ఈ మేరకు తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని మిగతా 7లో



## వైసిపి పాలనలో భూమాయ

- నేతల కబ్జాలో లక్షన్నర ఎకరాల భూమి
- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలు బయటపడతాయి
- గత ప్రభుత్వంలో రూ.40 వేల కోట్లు భూ అక్రమాలు
- మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపణ

అమరావతి,జూలై 30 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో వైసీపీ పాలనలో పెద్దఎత్తున భూదోపిడీ జరిగిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. లక్షన్నర ఎకరాల భూమిని మిగతా 7లో

## మహిళలకు భద్రత కల్పించాలి



- గంజాయి నిషేధం కోసం తీవ్ర కృషి
- ఏజెన్సీలో గంజాయి పంట మీద సీసీ కెమెరాలతో నిఘా
- గంజాయి నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- గత ప్రభుత్వ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

విశాఖ,జూలై 30(ఆంధ్రపత్రిక): వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. గంజాయి నివారణ, పోలీస్ సంక్షేమం మీద సమీక్ష నిర్వహించామని తెలిపారు. పోలీసు విభాగం ఇన్వెస్టిగేషన్ టూల్ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# కొండంత రాచకొండ

కథా సాహిత్యంలో నిత్యవసంతుడైన రావిశాస్త్రి కృతులన్నీ గొప్పవి. ఆయన వాటికంటే ఇంకా గొప్పవాడు.ఈ గొప్పతనంసహజ ప్రతిభ వల్ల,సాధన వల్ల,ఆచరణ వల్ల,పరిశీలన వల్ల, మంచితనం వల్ల వచ్చినవి.ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో ఎన్నో గొప్ప కథలు ఉన్నాయి, ఎందరో గొప్ప కథకులు ఉన్నారు.వారందరిలో రావిశాస్త్రిది విభిన్నమైన ధోరణి,విలక్షణమైన విధానం,సులక్షణమైన తీరు.కొంతమంది కథకులుతాము ఎంచుకున్న కథావస్తువుచాలా గొప్పది అంటుంటారు,గొప్పగా చెబుతున్నామనీ అనుకుంటారు.కానీ,పాఠకులు అనుకోవాలి కదా? అందుకే వాళ్లెవరూ రావిశాస్త్రి వలె పాఠకలోకంలో ఇన్నేళ్లు నిలబడలేదు.మనసు పొరలను, మెదడు అరలను తొలచివేస్తూ,శరవేగంగా చదివించడమే కాక,చదివేటప్పుడు భావోద్వేగాలకు, రససిద్ధికి గురిచేయడమే కాక,చదవడం ముగిసిన తర్వాత కూడా వెంటాడే రచనే గొప్పది.ఆ కథలోని పాత్రలు,మాటలు,సన్నివేశాలు కొన్నాళ్లపాటుమనల్ని అక్కడే ఉండేట్టు చేస్తాయి.అలా సాగినదేగొప్ప కథ,గొప్ప నవల.రావిశాస్త్రి కథలన్నీ అలాంటివే.మనసు,మెదడు ఏకకాలంలో విభిన్న స్పందనలకు గురయ్యేట్టు చేసే అనల్ప కథాకథన శిల్పం రావిశాస్త్రి సొంతం.ప్రతి కథలో గొప్ప బిగి ఉంటుంది.మనతో ఎవరో మాట్లాడుతున్నట్లు,మనపై ఎవరో కోప్పడుతున్నట్లు,మన చెవిలో ఎవరోహితబోధ చేస్తునట్లు,మన గుండెను ఎవరో పిండినట్టు,మనల్ని ఎవరో నడిపిస్తున్నట్లు.. ఉంటుంది రావి శాస్త్రి కథాకథన సంవిధానం.“లోకంబు వీడి రసంబు లేదు” అంటాడువిశ్వనాథ సత్యనారాయణ.ఈ విశ్వనాథుడు లోకం నుంచే కథలు పుట్టించాడు,రసం పండించాడు.రావిశాస్త్రి చేతిలోఏదో మత్తుమందు ఉంది.అందుకేనేమో! ఇన్నేళ్ల నుంచి వెంటాడుతున్నాడు.తను,తండ్రి,తాత అందరూ న్యాయవాదులే.తాత నుంచి వృత్తి మెళుకువలు నేర్చుకున్నాడు.కాడి మధ్యలో పడేసి తండ్రి వ్యవసాయంలోకి వెళ్లిపోయినా,ఈయన మాత్రం న్యాయవాదాన్నే ఎంచుకున్నాడు,ధర్మాన్నే నమ్ముకున్నాడు.న్యాయవాద వృత్తినిఅమ్మకపువస్తువుగా చూడలేదు.నమ్మిన వాళ్ళవైపు నిలిచాడు.ఆయనను నమ్ముకున్న వాళ్లంతా కటిక పేదవాళ్లే.వారి గుండెల్లో ‘ఇల్లు’కట్టుకున్నాడు. శాస్త్రిబాబు... శాస్త్రిబాబు (చాత్రిబాబు)అంటూ పేదోళ్లు ఆయన చుట్టూ తిరిగారు.ఆయన న్యాయం,ధర్మం చుట్టూ తిరిగాడు.ఈ ప్రయాణంలో ఎవరికీ వెరవలేదు,దేనికీ లొంగలేదు.పోలీసు,న్యాయస్థానాలు,పాలన, రాజకీయాలు మొదలైన వ్యవస్థల్లో వ్యవస్థీకృతమైన లోపాలనుఎత్తి చూపిస్తూ,ఘాటైన చురకలు వేస్తూ కథలు అల్లినా,కదం తొక్కుతూ పోరాటం చేసినా.. వాళ్లందరికీ వ్యక్తిగతంగారావిశాస్త్రి పట్ల చెప్పలేని గౌరవం,చాలా ఇష్టం.ఆయన తిట్టినా చాలా అందంగా ఉంటుందని,ఆ చురకలోఏదో చమక్కు ఉంటుందని,ఆ పనిలో లోకోపకారం ఉంటుందని వారందరూ భావించేవారు.ఆయనంటే పేదోళ్లకుఎంత ప్రేమో,పెద్దోళ్లకు అంత హడల్!తను నమ్మిన మార్గంలో ఊచలు లెక్కపెట్టినా,తన పంథాను మార్చుకోలేదు.సామాన్యుల జీవితాలే ఎక్కువగా ఆయన కథా వస్తువులు.జీవితంలో ప్రతి క్షణం ఓడిపోతున్న, మోసపోతున్న,కోల్పోతున్న బక్కవాళ్ళందరూఆయన కథల్లో పాత్రలు.సమాజాన్ని శాసిస్తున్న వ్యవస్థలను అంత పచ్చిగా,అంత అందంగా ఎవరూ తూర్పారపట్టలేదు.ప్రజల భాష,ఉత్తరాంధ్ర యాస ఎంచుకున్నాడు.అందులో గురజాడ ప్రభావం కూడా ఉంది.చెణుకులో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఉంటాడు.చమత్కారంలో,బలమైన వాక్కులో శ్రీశ్రీ కూడా ఉంటాడు.ఇందరి ప్రభావం ఉన్నా,తన భావప్రకటన కొత్తగా ఉంటుంది,భాష గమ్మత్తుగా ఉంటుంది.గురజాడ ‘కన్యాశుల్కం’లో వలె ఉత్తరాంధ్ర మాండలీకంతొంగి చూసినా,అన్ని సీమల తెలుగువాళ్ళు రావిశాస్త్రిని హాయిగా చదువుకున్నారు,ప్రతి పలుకును,ప్రతి నడకను మనసారా తమలో కలుపుకున్నారు.అందుకే, కథారచనలో చాలామందిని దాటి ముందుకు వెళ్లిపోయాడు.విరసంతో కొంతకాలం సావాసం చేసినా,ఆయన సరసం ఆయనదే.ఆయన నోటి నుంచి వచ్చినకొన్ని మాటలు తదనంతర కాలంలో‘స్టేట్ మెంట్లు’గా మారి పోయాయి.అంతటి దార్శనికత,శక్తి,నిర్మాణంఆ వాక్కులో నిక్షిప్తమై ఉన్నాయి.ప్రముఖ కథకుడు భరాగో (భమిడిపాటి రాంగోపాలం)వంటివారిపైఆయన ప్రభావం చాలా ఎక్కువ.రావిశాస్త్రికి సంబంధించిన ముచ్చట్లు మొదలు పెడితే?కాలమే తెలియకుండా గడిచిపోతుంది.“నాకు క్యాస్ట్ ఫీలింగ్ లేదు, కానీ! సబ్ క్యాస్ట్ ఫీలింగ్ ఉంది” అంటూ చమత్కరించేవారని రావిశాస్త్రికి సంబంధించిన ముచ్చట్లను భరాగో తరచూ గుర్తుచేసుకొనేవారు.రావిశాస్త్రి కథలు,సంభాషణలు,ఆయన చేసిన మేళ్లుఅన్నీ గొప్పవే.ఆయనను అనుకరించాలని చాలామంది ప్రయత్నించారు,ప్రయత్నిస్తూనే ఉన్నారు.అది కుదిరే పని కాదు.అది ఆయనకే చెల్లింది.రావిశాస్త్రి కేవలం గొప్పకథకుడే కాదు,గొప్ప మనిషి.ఈ అనుకరించడానికి పూనుకునే కథకులు ఆయన మనిషితనాన్ని కూడా అందిపుచ్చుకుంటేఅదే చాలు,కొంత సమాజమైనా బాగుపడుతుంది.తాను పరిశీలించిన జీవితాలను కథల్లో పెట్టడమే కాక,ఆ జీవితాలు బాగుపడడానికి,చెడిపోకుండా ఉండడానికి అహరహం తపించినవాడు రావిశాస్త్రి. ఆయనకు గొప్ప పేరు తెచ్చిపెట్టిన నవల ‘అల్పజీవి’.అది మూడు పదుల వయస్సులో రాశాడు.జేమ్స్ జాయిస్ ప్రభావంతో రాశానని చెప్పుకున్నాడు.రచనలోనినడకలో వేగం పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది.ఆ పదాల వెంట పరుగులు తీస్తూ చదువుకున్నారు.ఆయనలోఆ వేడి,ఆ వేగం చివర వరకూ అలాగే సాగాయి.రావిశాస్త్రిలోనిఆ విశిష్ట విశేష కథాకథన శిల్పమే ఆయనను ఇన్నేళ్ల పాటు ప్రత్యేకంగా నిలపింది.పిరికివాడికి ధైర్యం నూరిపోయాలని,చెడ్డవాడికి బుద్ధిచెప్పాలని,అమాయకుడిలో తెలివిని వికసింపజేయాలని,పేదవాడి జీవితంలో దీపాలను వెలిగించాలన్నది ఆయన తహతహ.విభిన్న అంశాలపై అసంఖ్యాకంగా రచనలు చేశాడు.ఆరు సారా కథలు, ఆరు సారో కథలు,సొమ్ములు పోనాయండి,బుక్కులు, గోవులొస్తున్నాయి జాగ్రత్త, రత్తాలు-రాంబాబు,రాజు మహిషీ మొదలైనవన్నీ ప్రసిద్ధమే.నిజం,తిరస్కృతి,విషాదం వంటి నాటకాలు,నాటికలు కూడా రాశాడు.ఆయన రచించిన చివరి నవల ‘ఇల్లు’.రావిశాస్త్రికి చార్లెస్ డికెన్స్ అంటే ఎంత ఇష్టమో,ధూర్జటి అంటే అంతకంటే ఎక్కువ ఇష్టం.డేవిడ్ కాపర్ ఫీల్డ్ రచనల పట్ల ఎంత మక్కువ ఉందో కాళిదాసు,ఆదిశంకరాచార్య సారస్వతాన్నీ అంతే అధ్యయనం చేశారు.కాపర్ ఫీల్డ్ ను ఎలా చదవాలో రావిశాస్త్రి వివరించే తీరు అద్భుతమని ఆయన సన్నిహితులు చెబుతుంటారు.ధూర్జటి ‘శ్రీకాళహస్తీశ్వరశతకం’, గురజాడ ‘కన్యాశుల్కం’ ఆయన నిత్యపఠనీయ గ్రంథాలు.‘శంకర అద్వైతం’పై ఆయనకుండే అధికారం గొప్పదని పెద్దలు చెబుతారు.కథల్లో అంతగా ప్రయాణం చేసినా,పద్యంపై ప్రత్యేక మమకారం ఉండేది.వారి సంభాషణా చాతుర్యం, హాస్యప్రియత్వం లోకవిదితమే. ఇన్ని ప్రియత్వాలున్నా, ప్రచారప్రియత్వం,కీర్తికండూతి రవ్వంత కూడా లేని గొప్పవ్యక్తి. పురస్కారాలను తిరస్కరించడం,వెనక్కు ఇచ్చేయడంఇప్పుడు సంచలన వార్తలు అవుతున్నాయి.ఈ పనులన్నీ ఆయన అప్పుడే చేశాడు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రకటించిన ‘కళాప్రపూర్ణ’ను తిరస్కరించాడు,కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డును వెనక్కు ఇచ్చేశాడు.గుర్తింపు కోసం, భుజకీర్తుల కోసం ఆయనఏదీ రాయలేదు,ఏవీ చేయలేదు.సగటు మనిషి కోసం,తన ఆత్మతృప్తి కోసమే పనిచేసుకుంటూ వెళ్లిపోయాడు.ఆ క్రమంలో అంతటి గుర్తింపు వచ్చింది.“తాను వ్రాస్తున్నది ఏ మంచికిహాని కలిగిస్తుందో,ఏ చెడ్డకు ఉపకరిస్తుందో అని అలోచించాల్సిన అవసరం ఉంది.మంచికి హాని,చెడ్డకు సహాయము చెయ్యకూడదని నేను భావిస్తున్నాను”... అని రావిశాస్త్రి అన్న మాటలు చాలా గొప్పవి.గొప్ప న్యాయమూర్తి మాత్రమేఅంత గొప్ప మాటలు అనగలడు. అందుకే,ఆయన న్యాయవాదిగా,కథకుడుగా, మనిషిగాఅంత గొప్పవాడిగా గొప్పకీర్తి గడించాడు.30 జులై,1922లో శ్రీకాకుళంలో జన్మించి,10 నవంబర్, 1993లో విశాఖపట్నంలో తనువు చలించారు.విశాఖపట్నం అంటే? ఆయనకు చెప్పలేనంత ఇష్టం.“ఆ ఏడు కొండల కంటే?మా యారాడ కొండలు గొప్పవి” అన్న ఆయన మాటలు..ఎప్పటికీ ఆ కొండల గుండెల్లో మ్రోగుతూనే ఉంటాయి.శతవసంత వేళలో,కొండంత రాచకొండను కొలుచుకుందాం.ఆయన సాహిత్యం,వ్యక్తిత్వం తరతరాలకు చాటిచెప్పే పనిలో ప్రభుత్వాలు,ప్రజలు భాగస్వామ్యం కావాలి.

# అంధకారం నుంచి బయట పడిన శ్రీగంధం రైతులు

నిన్న మొన్నటి వరకు అంధకారంలో అలమటిస్తూ, దిక్కులు తెలియకుండా దిగాలు పడిన శ్రీగంధం రైతులకు ఒక అపురూప అవకాశం అందివచ్చింది. శ్రీగంధం పెంపకందారులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న శ్రీగంధం తోటలు అమ్మకం ప్రారంభమైంది. పశ్చిమ గోదావరి జిల్లా, విజయరాయ మండలంలోని బాపిరాజుగూడెంలో జి.పి. రావు (గారపాటి పూర్ణచంద్రరావు) మూడు ఎకరాల్లో పెంచిన శ్రీగంధం తోటలోని చెట్లను ఇటీవలే నరకటం పూర్తి చేశారు. తెలుగు రాష్ట్రాలలో శ్రీగంధం తోటను అమ్మిన రైతుగా జి.పి. రావు తెలుగు రాష్ట్రాల చరిత్రలో నిలిచారు. పొలాల్లోను, ఇండ్ల వద్ద పెంచుకున్న శ్రీగంధం చెట్లను అమ్ముకున్న సంఘటనలున్నాయి. మూడు ఎకరాల్లోని తోటను ఒకేసారి నరికి జి.పి. రావు చరిత్ర సృష్టించారు. ఇరవై ఏళ్ల క్రితం మన రాష్ట్రాల్లో ప్రారంభమైన శ్రీగంధం సాగు ఒకప్పుడు ఉధృతమైంది. పక్వానికి వచ్చిన చెట్లను అమ్ముకోటానికి రైతులు ముందుకు వచ్చారు. అవకాశాలు అందిరాలేదు. ముఖ్యంగా కొనుగోలుదారులు ముందుకు రాలేదు. ప్రభుత్వ ఆంక్షలు కూడా కొన్ని అడ్డు వచ్చేవి. అలాంటి దశలోనే శ్రీగంధం చెట్లను దొంగలు రాత్రిపూట నరుక్కుపోవటం మొదలైంది. జి.పి. రావు కూడా ఎన్నో అవస్థలు పడి తోటి సాగు దారులకు మార్గదర్శకులయ్యారు.పదేళ్ళ క్రితం శ్రీగంధం సాగుకు సుముఖత వ్యక్తం చేసి శ్రీగంధం నాటటానికి రైతులు పరుగులు తీశారు. ప్రస్తుతం విముఖత వ్యక్తం చేస్తున్నారు. శ్రీగంధం విషయంలో జరుగుతున్న ప్రచారానికి, ప్రస్తుత పరిస్థితులకు పొంతన కుదరటం లేదు. తెలుగు రాష్ట్రాల్లో పక్వానికి వచ్చిన శ్రీగంధం చెట్లు వున్నది కొద్దిమంది వద్ద మాత్రమే! వాటిని అమ్ముకోటానికి అనువైన దారి కనిపించక పెంపకందారులు నానా అవస్థలు పడుతున్నారు. పదేళ్ళ క్రితం వ్యవసాయ రచయితలు ప్రింటు మీడియాకు శ్రీగంధం సాగు సమాచారం అందించారు. (వారిలో నేను ఒకడ్ని) అటు తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా రైతుల్ని ప్రోత్సహించింది. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే, మీడియా ప్రచారం నమ్మిన రైతులు అగాధంలో కూరుకుపోయినట్లు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నట్లు స్పష్టమవుతుంది. ప్రభుత్వాలు ప్రోత్సహించక పోగా అవరోధాలు కల్పించటం వల్ల శ్రీగంధం పెంపకందారులు భయాందోళనలకు గురవుతున్నారు.

**శ్రీగంధం సాగుదారుల అనుభవాలు:**

“శ్రీగంధం సిరులు కురిపించేదే! అందుకు సందేహం లేదు. దుబాయ్ లాంటి దేశాల్లో శ్రీగంధం హార్డ్ వుడ్. కిలో 40 వేల రోపాయలు ధర పలుకుతుంది, శ్రీగంధం అమ్ముకోవటంలో కొన్ని ఇబ్బందులున్నాయి” అని వివరించారు తెలంగాణ శ్రీగంధం సహాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి కాగితపురం రవీంద్రరెడ్డి. మనకు సరిహద్దులోని కర్ణాటకలో కూడా కిలో శ్రీగంధం హార్డ్ వుడ్ 14 వేల రూపాయలగా నిర్ణయించారు. మన రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి మళ్లించిన దాఖలాలు లేవు. 2001 వరకు శ్రీగంధం సాగు పై వున్న బ్యాన్ ను కేంద్రప్రభుత్వం రద్దు చేసి, శ్రీగంధం సాగును ప్రోత్సహించారని. అటు తర్వాత శ్రీగంధం సాగును ఎగుమతులను నిషేధించింది. “కిటికీలు తెరిచి తలుపులు మూసివేసినట్లు”గా కేంద్రం చర్యలు వున్నాయని రవీంద్రరెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ లో ఉత్పత్తయ్యే శ్రీగంధం నెం.1 గా వుంటుంది. రైతులకే నష్టం కాదు. ప్రభుత్వాలకు సుంకాల ద్వారా సమకూరే ఆదాయానికి భారీగా నష్టం జరుగుతుంది. పైగా ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకునే దుస్థితి కొనసాగుతుంది. మన రైతులు పండించే సరుకు నాణ్యమైనదిగా వున్నప్పుడు, రైతుల్ని ప్రోత్సహించి, ఉత్పత్తులు పెంచి, ఎగుమతులను ప్రోత్సహించాల్సిన కేంద్రం, అందుకవసరమైన చర్యలు చేపట్టటం లేదు” అంటున్నారు రవీంద్రరెడ్డి. “తెలుగు రాష్ట్రాల్లో నరుకుడుకు తయారైన శ్రీగంధం తోటలు మాత్రమే కాక ఇళ్ళ వద్ద, చేలగట్ల మీద పెంచినవి చాలా చోట్ల వున్నాయి. వాటిని అమ్ముకునే దారి కూడా పెంపకందారులకు లేదు” అని అన్నారు రవీంద్రరెడ్డి.

**ఇస్తారపు రెడ్డి:**

వీరు తెలంగాణ శ్రీగంధం సహాయ సహకార సంఘం అధ్యక్షులు. 18 శ్రీగంధం చెట్లను అమ్మగలిగిన పోరాటయోధుడు. తన బత్తాయి తోటలో పెంచిన 18 శ్రీగంధం చెట్లు అమ్ముకోటానికి, రెండేళ్ళు అవస్థలు పడ్డారు. “శ్రీగంధం రైతుల అవస్థలను అధికారులు పట్టించుకునే స్థితిలో లేరు. ఆనాడు శ్రీగంధం చెట్లు అమ్ముకోటానికి అవస్థలు పడ్డాను అన్నారు ఇస్తారపు రెడ్డి.

**కృష్ణారావు:**

నెల్లూరు జిల్లా, ఆత్మకూరుకు చెందిన గోగినేని కృష్ణారావు కన్నా ముందు శ్రీగంధం చెట్లను నాటిన వారు తెలుగు రాష్ట్రాల్లో కనిపించరు. సుమారు 105 ఎకరాల్లో 20-25 ఏళ్ల వయస్సు గల శ్రీగంధం చెట్లు వారి తోటలో ఉన్నాయి. వాటిని అమ్మటం కోసం గత కొన్నేళ్లుగా వారు ప్రయత్నిస్తున్నారు. పైగా వీరు “ఆంధ్రప్రదేశ్ శాండల్ వుడ్ అండ్ రెడ్ శాండిల్ (గ్రోయర్స్ అసోసియేషన్” ఉపాధ్యక్షులు కూడా. పక్వానికి వచ్చిన చెట్లను అమ్ముకోటానికి కృష్ణారావు చేసిన ప్రయత్నాల్లో ఒక్కటీ ఫలితాన్నివ్వలేదు. మరో బెడద వారి మెడకు చుట్టుకుంది. శ్రీగంధం చెట్లను కాపాడటానికి రాత్రిళ్ళు కాపలాదారులను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అందుకోసం నెలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. శ్రీగంధం పెంచటం కోసం పడిన అవస్థ కన్నా అమ్ముకోవటానికి రెట్టింపు అవస్థలు ఎదురవుతున్నాయంటున్నారు కృష్ణారావు.

**మట్టా వెంకటేశ్వరరావు:**

“శ్రీగంధం చావ ఖరీదు కిలో 8 వేల నుంచి 10 వేల రూపాయలుంటుంది. వేళ్ళు అంతకన్నా రెట్టింపు ధర పలుకుతుంది. శ్రీగంధం నూనె లీటరు రెండు లక్షలుండటం కారణం వల్ల శ్రీగంధం ధర గణనీయంగా పెరుగుతుంది” అన్నారు పెదవేగి మండలం విజయరాయికి చెందిన మట్టా వెంకటేశ్వరరావు. వీరు ఇంటి వద్ద పెంచుతున్న శ్రీగంధం చెట్లు ఫోటోలతో 2009లో నేను వ్యాసం రాయటం జరిగింది. అప్పటికే అది తయారైందని వెంకటేశ్వరరావు చెప్పటం, ఆ తర్వాత శ్రీగంధంకు విస్తృత ప్రచారం చేసిన వీరమాచనేని సుదీర్ అంగీకరించటం జరిగింది. వెంకటేశ్వరరావుకు ఏలూరులోని శ్రీగంధం ఉప ఉత్పత్తుల సంస్థతో మంచి సంబంధాలున్నాయి. అయినా తన ఇంటి వద్ద వున్న శ్రీగంధం చెట్లను అమ్ముకోలేకపోయారు. ఇంటి వద్ద చెట్టుకు కాపలా అవసరం ఉండదనుకున్నారు. ఇటీవల ఒక రాత్రిపూట ఇంటి వద్ద మట్టా వెంకటేశ్వరరావు శ్రీగంధం చెట్లను కూడా దొంగలు నరుక్కుపోయారు. ఈ సంఘటనతో శ్రీగంధం రైతుల్లో ఆందోళన మొదలైంది. శ్రీగంధం చెట్లను రాత్రిళ్ళు దొంగలు నరుక్కుపోవటం, పోలీసులు కేసులు నమోదు చేయటం కూడా జరిగింది. శ్రీగంధం సాగు చేసిన రైతులు ఆ పంటను అమ్ముకోలేక పోవటమే కాదు, కాపాడుకునే స్థితిలో కూడా ఆర్థిక ఇబ్బందుల నెదుర్కుంటున్నారు.

**గారపాటి పూర్ణచంద్రరావు:**

జి.పి రావుగా గుర్తింపు పొందిన వీరిది పశ్చిమ గోదావరి జిల్లా. ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంటులో సుదీర్ఘకాలం బొంబాయిలో పనిచేసి, అక్కడే పదవీవిరమణ చేశారు. అనంతరం స్వగ్రామమైన బాపిరాజుగూడెంలో మూడు ఎకరాల్లో శ్రీగంధం నాటారు. నిజం చెప్పాలంటే వారికి వ్యవసాయం చేయవలసిన అవసరం కూడా లేదు. కుటుంబీకులు ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. ఇన్‌కంటాక్స్ కమీషనరుగా బొంబాయిలో పనిచేస్తున్న కాలంలో శ్రీగంధం వారి దృష్టి నాకర్షించింది. దీన్ని సాగు చేసి ఆ అనుభవాలు, ఆదాయం రైతులకు అందించాలనే సత్సంకల్పంతో జి.పి. రావు శ్రీగంధం సాగు చేపట్టారు. శ్రీగంధం తోటకు అందుబాటులో వున్న కోకో తోటలో ఇల్లు నిర్మించుకుని భార్యతో కలిసి వుంటున్నారు. శ్రీగంధం చెట్లకు 13 ఏళ్ల వయసు వచ్చినప్పటి నుంచి అమ్మకం ప్రయత్నాలు ప్రారంభించారు. అటవీశాఖకు దరఖాస్తు చేశారు. వారు వచ్చి, చెట్లను పరిశీలించి, తయారైన చెట్లకు మార్కింగ్ ఇచ్చి వెళ్ళారు. కొంత కాలం గడిచింది. పని ముందుకు సాగలేదు. మళ్ళీ అటవీ శాఖను సంప్రదించగా, రెండవసారి మళ్ళీ మార్కింగ్ ఇచ్చి వెళ్ళారు. మూడు ఎకరాల పొలంలో పెంచిన శ్రీగంధం చెట్లలో నరుకుడుకు అనువైనవి 182 చెట్లుగా నిర్ధారించి వెళ్ళారు. అధికారుల కాలయాపనలో కొనుగోలు చేయటానికి వచ్చిన బయ్యరు వెనకడుగు వేశాడు. మళ్ళీ వెదుక్కోవలసిన అవసరం ఏర్పడింది. శ్రీగంధం ఇన్నేళ్ళు పెంచాను, ఇంత ఖర్చు చేశాను, ఇంత ఆదాయం వచ్చింది” అని రైతులకు వివరించాలన్నది వారి సంకల్పం. పైగా వారికి ఒక అసోసియేషన్ కూడా వుంది (ఆ వివరాలు ప్రింట్ మీడియాకు మొదటగా అందించాలన్నది నా తపన, తాపత్రయం కూడా) తోట నరికి శ్రీగంధం అమ్మకం జరిపిన తొలి రైతుగా తెలుగు రాష్ట్రాల్లో జి.పి. రావు నిలిచిపోతారు.ఎన్నో అవస్థలు పడిన జి.పి రావు తన మూడెకరాల్లో శ్రీగంధం 182 చెట్లు, అటవీశాఖ వారి అనుమతి మేరకు నరికించి, అమ్మితొటి రైతులకు ఒక మార్గం చూపించారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# అలనాటి మేటి గాయకుడు రఫీ

హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. ఆయన ఉత్తర భారత ప్రముఖ నేపథ్య గాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు. కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం.తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పుడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటు దేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు.‘గావ్ కీ గోరి’ అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ ‘సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ’ పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం నిజంగా మహమ్మద్ రఫీ యుగం. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు. రఫీ, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్య గాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది. మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం, జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డుతో పాటు పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు ఆయన్ని వరించాయి. హిందీతో పాటు 17 భారతీయ భాషల్లో 20వేలకు పైగా పాటలు పాడాడు. తొలితరం భారతీయ సినీ సంగీత సాగర ప్రయాణానికి దిక్సూచి లాంటి వాడు రఫీ. పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రిషీ కపూర్ వంటి మూడు తరాల బాలీవుడ్ నటులకు స్వరాలు అందించిన ఘనత రఫీ సొంతం. తెలుగు విషయానికొస్తే...తండ్రి ఎన్టీఆర్, కొడుకు బాలకృష్ణకు ప్లేబ్యాక్ అందించారు రఫీ.నౌషాద్ కోసం రఫీ మొత్తం 149 పాటలు, బర్మన్‌తో కలిసి 37 చిత్రాలలో పని చేశాడు, శంకర్ - జైకిషన్ కోసం రఫీ మొత్తం 341 సంఖ్యలను (216 సోలో) పాడారు. కల్యాంజీ ఆనంద్జీ రఫీ స్వరంలో సుమారు 170 పాటలు కంపోజ్ చేశారు. రవితో , మదన్ మోహన్‌తో , ఓ.పీ.నయ్యర్‌తో, లక్ష్మీకాంత్ - ప్యారేలాల్‌తో, రోషన్, జైదేవ్, ఖయ్యామ్, రాజేష్ రోషన్, రవీంద్ర జైన్, బాపి లాహిరి, సపన్ జగ్మోహన్ వంటి సంగీత దర్శకులందరికీ తరచూ పాడారు. ఉషా ఖన్నా , సోనిక్ ఒమి , చిత్రగుప్తా , ఎస్ఎన్ త్రిపాఠి , ఎన్. దత్తా మరియు ఆర్.డి బర్మన్ లాంటి



సంగీత దర్శకులతో పని చేశాడు.అనేక ప్రైవేట్ ఆల్బమ్‌లను వివిధ శైలులు మరియు భాషలలో రికార్డ్ చేశాడు. గిన్నిస్ రికార్డు ప్రకారం భారతీయ భాషలలో 28,000 పాటలను రికార్డ్ చేసినట్లు పేర్కొన్నారు.రఫీ రెండు సినిమాల్లో నటించాడు. లైలా మజ్ను (1945) చిత్రంలో “తేరా జల్వా జిస్ నే దేఖా” మరియు జుగ్ను (1947) చిత్రంలో “వో అప్ని యాద్ దిలాన్ కో” పాటల కోసం తెరపై కనిపించాడు. 1948 - స్వతంత్ర భారత మొదటి సాంవత్సరిక ఉత్సవాలలో రజత పతాకాన్ని జవహర్ లాల్ నెహ్రూ చేతుల ద్వారా ప్రదానం చేయ బడింది. 1967 - భారత ప్రభుత్వంచే పద్మశ్రీ బిరుదు ప్రదానం చేయ బడింది.2001 - హీరో హోండా, స్టార్ డస్ట్ మేగజైన్ లద్వారా “బెస్ట్ సింగర్ ఆఫ్ ద మిలీనియం గౌరవ ప్రదానం.2013 - సి ఎన్ ఎన్.. ఐ బి ఎన్ పోల్ లో గ్రేటెస్ట్ వాయిస్ ఇన్ హిందీ సినిమాగా ఎన్నికయ్యాడు.“చౌధవీ కా చాంద్ హో” “తేరి ప్యారీ ప్యారీ సూరత్ కో”, “చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే”, “బహారో ఫూల్ బర్సావో”, “మై గావూ తుమ్ సోజావో”, “ఖిలోనా జాన్ కర్”, “క్యా హువా తేరా వా దా”, ఇలా ఒక్కటే మిటి, రఫీ పాడిన ఎన్నో పాటలు చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి.తెలుగులో ఆయన పాడిన ప్రతి పాట ఆణిముత్యమే. ‘భలే తమ్ముడు’ చిత్రంలోని “ఎంతవారు కానీ వేదాంతులైనా కానీ”, ఎన్టీఆర్ ‘ఆరాధన’లో “నా మది నిన్ను పిలిచింది గానమై”.. ‘అక్బర్ సలీం అనార్కలి’లో ఆయన పాడిన “సిపాయి” పాట నేటికీ తెలుగు ప్రేక్షకుల్లో మనసుల్లో అలాగే నిలిచి వుంది.1980 జూలై 31న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లి దాదాపు 40 ఏళ్లు దాటినా ఆయన స్వరం ప్రతిగుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అందుకే భారతీయ సినీ సంగీత ప్రపంచంలో రఫీ అమర గాయకుడిగా నిలిచి పోయాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# కర్ణ,దుర్యోధనులది నిజమైన స్నేహమా?

కర్ణుడిని, దుర్యోధనుడిని గొప్ప స్నేహితులు అనుకుంటారు. ఇలాంటి స్నేహాలు ఎంత ప్రమాదకరమో నిజంగా తెలుసుకోవాలి. స్నేహ లక్షణాలు ఇద్దరిలోనూ లేవు. స్నేహమంటే చెట్టాపట్టాలేసుకొని తిరిగేవాళ్ళు కాదు.పాపాన్నివారయతి యోజయతే హితాయగుహ్యన్నిగూహయతి గుణాన్ ప్రకటీకరోతి ఆపద్గతంచ న జహాతి దదాతి కాలే సన్మిత్ర లక్షణమిదం ప్రవదంతి సంతః!!(భర్తృహరి) స్నేహం అంటే మిత్రుడు పాపం చేయకుండా ఆపాలి. వాడికి హితమైనది చెప్పాలి. ఆపదలలో విడిచిపెట్టకూడదు, అవసరమైన సంపదలు ఇవ్వాలి. చివరి రెండూ మాత్రం పాటించారు ఇద్దరూ. మొదటి రెండూ లేవు. స్వార్థ పూరితమైన స్నేహానికి ఉదాహరణ చెప్పాలంటే దుర్యోధన, కర్ణులే. కుమారాస్త్రవిద్యా ప్రదర్శన సన్నివేశంలో వీళ్ళిద్దరికీ స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం ఎటువంటి పరిస్థితులలో ఏర్పడింది? అక్కడ అర్జునుడు చూపించిన అద్భుతమైన ప్రతాప ప్రదర్శనకి మొత్తం అందరూ చకితులై నిశ్చేష్టులై చూస్తూ ఉంటే దుర్యోధనుడికి బెంగపట్టుకుంది. భీముడు, నేను గదావిద్యలో పోటాపోటీ. అర్జునుడితో పోటీ ఏమిటి అని ఆలోచిస్తూ ఉంటే నేను అని వచ్చాడు కర్ణుడు. ఇప్పుడు దుర్యోధనుడికి పాండవులను దెబ్బతీయడానికి ఒకడు దొరికాడు గనుక వీడి స్నేహం నాకు కావాలి అనుకున్నాడు. అంటే వీడి స్నేహం ఎందుకోసం? పాండవులకోసం.కర్ణుడు ఎందుకు దుర్యోధనుడితో కలిశాడు? అంటే -కర్ణుడికి మహాస్పర్థ అర్జునుడితోనే. ఎలాగోలా అర్జునుని దెబ్బతీయాలి అని. అర్జునుడిని దెబ్బతీయాలంటే తనకి ఒక అండ ఉండాలి. అందుకని దుర్యోధనుని ప్రక్కకి చేరాడు. ఎంత అర్జునుడి మీద పగ లేకపోతే తన గురించి తెలిసినా వాళ్ళ అమ్మకి ఇచ్చిన మాట అర్జునుడిని తప్ప అందరినీ విడిచిపెడతాను అన్నాడు. అందుకే ద్రోణుడి దగ్గరికి వెళ్ళి బ్రహ్మాస్త్రం ఇమ్మని అడిగాడు. అప్పుడు ఆయన నువ్వు యోగ్యుడివి కాదు అన్నారు. నువ్వు ఇవ్వకపోతే నీ గురువు దగ్గరికి వెళ్తాను అని పరశురాముడి దగ్గరికి వెళ్ళాడు. ఇక్కడ గురుధిక్కారం. అటు



వంటి వాడికి మంత్రము, అస్త్రము వచ్చినా పనిచేయవు అని తెలుసుకోవాలి.కర్ణుడు పరశురాముని దగ్గరికి కూడా వంచనతో వెళ్ళాడు. ఉపనయన సంస్కారం లేనివాళ్ళకి మంత్రోపదేశం చేయరాదు గనుక తనకి తత్ సంస్కారములు లేవు గనుక బ్రహ్మాస్త్రం మంత్రం గనుక తాను విప్రుడు అని అబద్ధం ఆడాడు. అసత్యంతో గురువును ఆశ్రయించాడు. పోనీ ప్రయోజనం ఏమైనా గొప్పదా? ప్రయోజనం గొప్పదైతే దానిని ధర్మంగా స్వీకరించవచ్చు. అర్జునుడితో సమ ఉజ్జీ కావాలి అని మాత్రమే. ఆ సమయంలో అక్కడ పొరపాటున అయినా గోహత్య చేశాడు. ఆ గోవు కలిగిన బ్రాహ్మణుడు శపించాడు నువ్వు ఏ విద్య నేర్చుకున్నా వ్యర్థమైపోతుంది అని. అటుతర్వాత పరశురాముడికి కర్ణుడి మోసం తెలిసి ఆయనా శపించాడు. ఉద్దేశ్యం మంచిది కానప్పుడు విద్యనేర్చుకునేటప్పుడు వంచన ఎంత ప్రమాదకారియో తెలుసుకోవాలి.విద్యను ఒక వస్తువుగా చూస్తున్న నేటి నాగరికతలో ఈవిషయం తెలుసుకోవాలి. గురుదక్షిణ పారేశాం, వాళ్ళు విద్య నేర్పారు, అని అనుకోకూడదు. గురువును కేవలం ఒక మంత్రం ఇచ్చినటువంటి ఒకానొక వస్తువు అనుకోకూడదు. ఆ మంత్రము, ఆ దైవము గురురూపంలో ఉన్నారనే భావన ఉండాలి. అందుకే సృష్టిలో గురువును విడిచిపెడితే పరమేశ్వరుడు కూడా కాపాడడు. గురువును విడిచిపెట్టి ఎన్ని మంత్రాలు, జపాలు, తపాలు చేసినా వాడిని ఏ దేవతా రక్షించదు. సర్వనాశనం అవుతాడు అని చెప్తున్నారు. అర్జునుడు గురుభక్తికి ఒక ఉదాహరణ, కర్ణుడు గురుతిరస్కారానికి ఒక ఉదాహరణ. పైగా తన అస్త్రాలన్నీ శాపగ్రస్తాలు అని కర్ణుడికి తెలుసు. తన అస్త్రాల మీద తనకే నమ్మకం లేదు. అర్జునుడి దగ్గర ఆ దోషం లేదు. అటువంటప్పుడు ఏం చూసుకొని దుర్యోధనుడికి ధైర్యం చెప్పాడు. ఇంతకంటే దుర్మార్గం, మిత్రద్రోహం మరొకటి ఉంటుందా? తన అస్త్రములు శాపోపహతములు అని తెలిసినప్పుడు, తన విజయం మీద తనకే నమ్మకం లేనప్పుడు నేనున్నాను ఫరవాలేదు అని చెప్తాడా?అంటే ఒకవిధంగా దుర్యోధనుడిని వంచనచేసి ముంచాడు.నన్ను వంచన చేశావు మిత్రద్రోహి అనడానికి దుర్యోధనుడికి అర్హత లేదు. స్వార్థ స్నేహాలు ఇలాగే ఉంటాయి. ఇది తెలియక మనవాళ్ళు గొప్ప మిత్రుడిలాగా చూపిస్తూ ఉంటారు.కురుక్షేత్ర యుద్ధంలో దుర్యోధనుడి పక్షాన పోరాడి నశించిన అసురాంశ కలవాళ్ళు ఇంక ఏ లోకాలకూ వెళ్ళక భూలోకంలో మానవులుగా పుట్టి భారతంలో కృష్ణుడినీ, ద్రౌపదినీ, విమర్శిస్తూ నవలలు, నాటకాలు, వ్యాసలు వ్రాస్తూ అవార్డులు తెచ్చుకుంటూ ఉన్నారు.

**సేనాధిపత్యం రమేష్**





కళాకారుల ప్రదర్శనలతో శ్రీరంగపట్నం వీధుల్లో ఆధ్యాత్మిక శోభ

అమ్మవారిని దర్శించిన డీఎస్పీ, సీఐ, వ్యవసాయ శాఖ ఏడి



## శ్రీరంగపట్నంలో గ్రామ దేవత మోదకొండమ్మ

# అమ్మవారి జాతర

**కోరుకొండ, జూలై 30 (ఆంధ్రపత్రిక):** శ్రీరంగపట్నం గ్రామ దేవత మాతృశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా కనుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ మద్దాల కృష్ణార్జునారావు, సూరిశెట్టి రాంబాబు, పెంటకోట బ్రహ్మం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి మద్దాల పెదఅమ్మాజీ రమణ, గ్రామస్తులు సహకారంతో అత్యంత వైభవంగాఅమ్మవారి జాతర మహోత్సవం జరిగింది. డప్పు వాయిద్యాలు, గరగ నృత్యాలు, కళారూపాల ప్రదర్శనలతో గ్రామ వీధులలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, కోరుకొండ డి.ఎస్.పి కె శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగమురళి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.కె మల్లికార్జునరావు, గ్రామ సర్పంచ్ మద్దాల పెద్ద అమ్మాజీ రమణ, తనకాల నాగేశ్వరరావు, మళ్ళ అప్పలనరసరావు, మాజీ సర్పంచ్ తనకాల బాబు, జనసేన నాయకులు పెంటకోట సూర్యనారాయణ (దత్తుడు), పెంటకోట బాలాజీ, దొడ్డి అప్పలరాజు, మద్దాల గంగాధర్, పెనకటి బ్రాహ్మజీ, గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు, పెద్ద సంఖ్యలో మహిళలువారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

## నేడు కోరుకొండలో జనవాణి (ప్రజాదర్బార్)కు

# శ్రీకారం



ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రజాశ్రేయస్సుకు మరింత చేరువ

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నిర్వహణ

**కోరుకొండ, జూలై 30 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ప్రజావాణి (ప్రజాదర్బార్) కార్యక్రమం నిర్వ హించ తలపెట్టినట్లు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజే శారు. ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకూ ఈకార్యక్రమం ఉంటుందన్నారు. ఈవేదిక ద్వారా కోరుకొండ మండల పరిధిలోని, గ్రామాల్లోని ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న అర్జీ రూపంలో అందజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత మేర అక్కడే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. కానిపక్షంలో మరికొన్ని పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని, ఈఅవకాశాన్ని కోరుకొండ మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. రాజానగరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఎన్డీఏ నాయకులు పాల్గొంటారు. ఎన్డీఏనాయకులు నాయకులు, కార్యకర్తలు హాజరు కావలసిందిగా కోరారు.

# సమాజ సేవే భగవంతుని సేవ

- సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు



**రావులపాలేం.జూలై 30(ఆంధ్రపత్రిక):** సమాజ సేవే పరమావధిగా ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయ సహకారాలు అందించినప్పుడే భగవంతు ని అనుగ్రహం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సత్యసాయి సేవాదళ్ సభ్యుల సర్వసభ్య సమావేశం స్థానిక సత్యసాయి అష్టదళ సేవా పుష్పం సేవా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు అడబాల కొండబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రశాంతి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఈ ఏడాది నవంబర్ నెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలు, స్కిల్ డెవలప్మెంట్ తదితర విభాగాల్లో నిర్వహిస్తున్న పలు సేవల పట్ల స్థానిక సేవా సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్ర రాష్ట్ర మెడికల్ సేవా విభాగం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ అధిక సంఖ్యలో సత్యసాయి సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరదలు, తుఫాను వల్ల నష్టపోయిన

# రైతులకు అండగా ఉంటాం

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలేం.జూలై 30 (ఆంధ్రపత్రిక):** అన్నదాతలపై పకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేస్తున్నాయని, ఇటీవల కాలం లో సంభవించిన వరుస తుఫాన్లు వరద ల వల్ల రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని పంటను కోల్పోయిన రైతులు అందర్నీ ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు హామీ ఇచ్చారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం బడుగువానిలంక చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం గ్రామాల లంక భూముల్లో గల పంటలను గోదావరికి సంభవించి న వరద ముంచెత్తడంతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక నాయకులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వరద ప్రభావంతో పంట నష్టపోయిన స్థానిక రైతుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్ట వివరాలను సేకరించాలని, నష్టపోయిన ఏ రైతు కంటతడి పెట్టరాదని, అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట నష్ట నమోదును సేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉద్యానవన పంటలైన బొప్పాయి, జామ, కూరగాయలు, పూ తోటలు, అరటి పంటలకు వరదల వలన భారీ నష్టం ఏర్పడిందని రైతులు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సహకర సంఘాలు

# బలోపేతం చెయ్యాలి



**రాజమహేంద్రవరం, జూలై 30(ఆంధ్రపత్రిక):** సహకార రంగాన్ని పటిష్ట పరచడం, కార్యకలాపాలను సమర్థ నిర్వహణా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం డిసిడిసి (జిల్లా సహకార అభివృద్ధి కమిటీ) సమావేశంకు కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సహకార సంఘాలు పూర్తి స్థాయిలో చురుగ్గా ఉండేలా చూడాలని ఆదేశించారు. సహకార సంఘాల వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరో ఆధారపడి ఉంటారని పేర్కొన్నారు. ప్రతి సహకార సంఘాలు నిర్వహించే కార్యకలాపాల విషయములో ఆడిటింగ్, రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాల్సి ఉందన్నారు. సహకార రంగం పటిష్ఠం పరచడంలో ఉత్పత్తి, మార్కెటింగు, సామర్ధ్యం పెంపు అత్యంత కీలకమైన అంశాలని పేర్కొన్నారు. ఆ మేరకు వ్యవసాయ, హార్టీకల్చర్, ఫిషరీస్, మార్కెటింగు తదితర విభాగాలు ఆధ్వర్యంలో ఎఫ్పివో లు ఏర్పాటు చెయ్యడం ద్వారా సహకార రంగాన్ని మరింత బలోపేతం చెయ్యడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. స్థానికంగా ప్రత్యేక ప్రొడక్ట్ ను గుర్తించడం ద్వారా మార్కెటింగు సౌకర్యాలు కల్పించటం సాధ్యం అవుతుందని తెలిపారు. అందులో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధ్వర్యంలో ఎన్ జి వో లను గుర్తించి కనీసం ఒక ఎఫ్పివో లో 300 మంది సభ్యులు ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. నాబార్డ్ అధ్వర్యంలో ఎన్జివో లతో సమావేశం ఏర్పాటు చేసి ఎఫ్పివో లను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జేసి /డిఆర్వోఆర్. నరసింహులు, జిల్లా సహకార అధికారి ఆర్ . శ్రీరాములు నాయుడు, నాబార్డు, ఎల్డిఎమ్, వ్యవసాయ, మార్కెటింగు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆంబోతిప్ప శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో

# అభిషేకాలు



**నరసాపురం/ మొగల్తూరు, జూలై 30 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామం ఆంబోతుప్పలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయం నందు ఆషాడమాసం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృత్తికా నక్షత్రం పుట్టినరోజు పురస్క రించుకొని స్వామివారికి ఆలయ నిర్వాహకులు ఐతం బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అత్యంత వైభవంగా జరిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అసౌక ర్యం కలగకుండా నిర్వహణ కమిటీ సభ్యులు తగిన పర్యవేక్షణ నిర్వహించారు.



## హై స్కూల్ మైదాన అభివృద్ధికి పూర్వ విద్యార్థులు

# విరాళాలు సేకరణ

**మొగల్తూరు, జూలై 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీ పెనుమర్శ రంగ రాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం అభివృద్ధి పరిచేందుకు 1982 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అభివృద్ధి పరిచేందుకు నిధులు సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ హైస్కూల్లో చదువుకున్న పూర్వపు విద్యార్థులు స్కూల్ మైదానం స్కూల్ అభివృద్ధికి వారికి తోచిన విరాళాలను సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మైదానం అభివృద్ధిపరిచేందుకు నిధులు సేకరణ పూర్వ విద్యార్థుల గ్రూపు ద్వారా సేకరణ జరుగుతోంది.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఆలమూరు మండల సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు బండారు ఆదేశం



**రావులపాలేం,జూలై 30 (ఆంధ్రపత్రిక):** మండలంలో పెండింగ్లో ఉన్న నాడు-నేడు,జల జీవన్ మిషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ అధికారులు త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు సూచించారు. మంగళవారం ఆలమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిధుల కొరతతో ఆగిపోయిన భవన నిర్మాణాలతో పాటుగా ప్రతి పనిని పూర్తి చేయడానికి తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జొన్నాడ- మండపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన ప్రమాదకరమైన గుంతల్ని వెంటనే పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కడియం వెదురుమూడి రహదారి నిర్మాణం గురించి సైతం ప్రణాళికలు రూపొందించాలన్నారు. అధికారులు గ్రామ సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళితే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. వర్షాల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది గనుక పారిశుధ్య నిర్వహణలో పంచాయతీలు శ్రద్ధ వహించాలని తెలిపారు. వ్యాధుల నియంత్రణలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను పంచాయితీ అధికారులతో కలిసి వైద్యారోగ్య శాఖ సైతం గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించిన తరువాత తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన శాసనసభ్యులు బండారు సత్యానందరావును మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. శాసనసభ్యునిగా 57 గ్రామాల్లో ఏ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం జరిగినా తనకు సంతోషమేనని అందుకు తగిన సహకారం, తోడ్పాటు అందిస్తానని స్థానిక ప్రజాప్రతినిధులకు బండారు సత్యా నందరావు భరోసా అందించారు. అందరం కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి ప్రజా సంక్షేమం కోసం, సమాజాభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## 54 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు

**మొగల్తూరు,జూలై 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం మోలపర్రు బీచ్లో వేంచేసి ఉన్న 54 అడుగుల అభయాంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు లంక పాపారావు స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 200 మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.



## రామన్నపాలెం శ్రీభక్త ఆంజనేయ స్వామికి

# ప్రత్యేక అభిషేకాలు

**నరసాపురం/మొగల్తూరు,జూలై 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు వాడపల్లి గోపాలకృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





# మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం

**నరసాపురం/ మొగల్తూరు. జూలై 29 (ఆంధ్రపత్రిక):** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం లో భాగంగా మంగళవారం నరసాపురం మున్సిపాలిటీ 12 వార్డు అంగన్వాడీ కేంద్రం నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగల్తూరు సి.డి.పి.ఓ బి.ఊర్మిళ అధ్యక్షతన తల్లులు మరియు అంగన్వాడీ కార్యకర్తలుకు పిసిపి ఎన్డిటి యాక్ట్, పిఓసిఎస్ఓ యాక్ట్, పిఓఎస్ హెచ్ యాక్ట్పై, అవగాహనా లింగ వివక్షత లేకుండా సమానత్వం ,చైల్డ్ మ్యారేజ్ వల్ల కలిగే నష్టం ముఖ్యంగా కెరియర్ గైడెన్స్ అంశాలు మరియు పరిశుభ్రత, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం అవగాహన, రక్తహీనత మరియు స్థిరమైన ఆలోచనలు స్థిరమైన ఆచరణల, ప్రభుత్వ సంబంధిత పథకాలు అనేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసీడీఎ స్ సూపర్ వైజర్ ఎం పద్మావతి, మహిళా పోలీస్ లు అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# నేడు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పర్యటన



**కోరుకొండ, జూలై 30 (ఆంధ్రపత్రిక):** తూర్పు గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా బుధవారం రాజానగరం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు వెల్లడించారు. సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామం నందు ఇటీవల కురిసిన వర్షాల వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. అనంతరం 10:00 గంటలకు రఘుదేవపురం గ్రామం నందు ఇటీవల మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. 10:20 గంటలకు రాపాక గ్రామం నందు ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. అనంతరం చిన్నకొండేపూడి గ్రామంలో ఇటీవల మరణించిన వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు 11:00 గంటలకు చిన్నకొండేపూడి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 12:00 గంటలకు కూనవరం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటలకు కోరుకొండ మండలం కోటి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 01:30 గంటలకు కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 02:30 గంటలకు, మునగాల గ్రామం నందు ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన వంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 03:15 గంటలకు, కోరుకొండ మండలం కనుపూరు గ్రామం నుండి ఇటీవల మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. 04:15 గంటలకు, కోరుకొండ మండలం బుచ్చింపేట గ్రామం నందు ఇటీవల కురిసిన వర్షాలు వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తారు. 5:15 లకు, అనంతరం రాజానగరం మండలం తోకాడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
విజయనగరం,అనకాపల్లి జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
అచ్యుతాపురం, మునగపాక, యలమంచిలి, వి.మాడుగుల, బుచ్చయ్యపేట, పాయకారావు పేట, నర్సీపట్నం, విజయనగరం, ఎస్.కోట, జామి, వేపాడ, గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, ఎల్.కోట, రాజాం.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హామీ**



**విశాఖపట్నం, జూలై 30 (ఆంధ్రపత్రిక):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం మంగళవారం నాడు ఆయన్ని కలిసారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గాజువాక శాసన సభ్యులుగా గెలుపొందడంతో పాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టిన సందర్భంగా కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కార్యవర్గ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను ఆయన సావధానంగా విన్నారు. అనంతరం పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్య ఎన్నాళ్ళగానో పరిష్కారానికి నోచుకో లేదని. తమ ప్రభుత్వ హయాంలో తప్పకుండా న్యాయం చేస్తామని భరోశా ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్తానని చెప్పారు. తప్పకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ మేలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. సొసైటీ గౌరవా ధ్యక్షులు జనార్దన్, సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ జర్నలిస్టుల హౌసింగ్ సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు ధవలేశ్వరపు రవికుమార్, కోశాధి కారి ఆలపాటి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు జె రవిచంద్ర, సహాయ కార్యదర్శులు బందరు శివ ప్రసాద్, ఎస్.అనూరాధ, పి.శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్, పీఏ రావు,ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.గురునాథ్, పవన్ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

**సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.వెంకట శేషమ్మ**




**విశాఖపట్నం, జూలై 30 (ఆంధ్రపత్రిక):**లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీనియర్ సివిల్ జడ్జి ఎం వెంకట శేషమ్మ హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి, సిబ్బందికి లింగ నిర్ధారణ పరీక్షల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ కం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం వెంకట శేషమ్మ మాట్లాడుతూ, ఆసుపత్రుల యందు లీగల్ అవేర్ నెస్ విషయాల గురించి, ఫోక్స్ చట్టం గురించి, లింగ నిర్ధారణ చేయరాదని, చేసినచో మొదటి సారి తప్పుకు 10 వేలు, 3 సంవత్సరములు జైలు శిక్ష, రెండవ సారి తప్పుకు 50 వేలు నుండి రూ 1,00,000 వరకు, 5 సంవత్సరముల జైలు శిక్ష, డాక్టర్ పై నేరం నిరూపణ ఐతే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ రద్దు చేయుట జరుగునని హెచ్చరించారు. కనుక ఎట్టి పరిస్తితులలోను డాక్టర్లు గాని అక్కడ సిబ్బంది గాని మరి ఏ ఇతర సిబ్బంది గాని లింగ నిర్ధారణ చేయరాదు, సైగలు ద్వారా గుర్తుల ద్వారా తెలియచేయుట కూడా నేరమే అని తెలియచేసారు. సెక్షన్ 17 ప్రకారం ప్రతీ స్కానింగ్ కేంద్రం అప్రోప్రియేట్ అథారిటీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని లేనిచో చట్ట రీత్యా నేరమన్నారు. ఎంపీపీ చట్టం 1971 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్త్రీలకు సంబందించిన చట్టాలను గురించి తెలియచేసారు. వాహనదారులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని కూడా తెలియచేసారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ, విశాఖపట్నం జిల్లాలో 341 స్కానింగ్ కేంద్రాల వారు చట్ట రీత్యా నమోదు చేసుకున్నవారని లేని వారు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. స్కాన్ చేసినప్పుడు లింగ నిర్ధారణ చేయరాదని, ప్రతీ స్కానింగ్ సెంటర్ నందు సోనాలజిస్ట్ కాని గైనకాలజిస్ట్ కాని రేడియోలజిస్ట్ లు స్కాన్ చేయాలని గర్భిణీ స్త్రీలు టిఫ్ఫా స్కాన్ అవసరం ఐనప్పుడు అనుసంధానించబడిన స్కానింగ్ కేంద్రం నందు ఉచితంగా స్కాన్ చేయుదురని తెలియచేసారు. ప్రతీ స్కానింగ్ కేంద్రం నందు సైనేజ్ బోర్డ్స్ ఇంగ్లీష్ ప్రాంతీయ బాషలో ప్రదర్శించాలని తెలియచేసారు. జిల్లా వ్యాది నిరోధక టీకాల నోడల్ అధికారి డాక్టర్ ఎస్ జీవనరాణి మాట్లాడుతూ, ప్రతీ గర్భిణీ స్త్రీ పుట్టే బిడ్డ ఆడయినా, మగయినా సమానత్వం పాటించాలని, ఇంట్లో ఉన్న పెద్ద వాళ్ళకి లింగ బేధం ఉండకూడదని అవగాహన కలుగచేయాలని తెలియచేసారు. డెమో బి.నాగేశ్వర రావు మాట్లాడుతూ పీసీపీఎన్డిట్ చట్టం గురించి మాట్లాడుతూ, ప్రతీ స్కాన్ కేంద్రం ఫారం ఎఫ్ ఆన్లైన్ లో మాత్రమే చేయాలని ఐఇసి బోర్డ్స్ స్కాన్ మెషిన్ ఉన్న గదిలో, బయట, రిసెప్షన్ నందు ప్రదర్శించాలని, ప్రతీ నెల పీసీపీఎన్డిట్ మంత్లీ రిపోర్ట్స్ ఆన్లైన్‌లో సబ్మిట్ చేయాలని తెలియచేసారు. ఈ సమావేశంలో డా.పూర్ణేంద్ర బాబు, డా.బి.ఉమావతి, ఐ.మనో రమ, డా.సమత, సమన్వయకర్త, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పలు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్, కార్యాలయ సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలుకావాలి

**- అధికారులను ఆదేశించిన జేసీ కె.మయూర్ అశోక్**



**విశాఖపట్నం, జూలై 30 (ఆంధ్రపత్రిక):**జిల్లాలో అమలవుతున్న నూతన ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలు కావాలని, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా లోని అగనంపూడి ఇసుక డిపోను ఆర్డీవో, డీడీ మైన్స్, తహశీల్దారుతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేస్తుందని అన్నారు. జిల్లాలో సజావుగా, సులభ తరంగా ఇసుక పంపిణీ విధానం అమలుకావాలని సంబందిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్త కుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టి, స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక ధరలను పారదర్శకంగా అమలుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, గనుల శాఖ ఉప సంచాలకులు డిఇవిఎస్ ఎస్ ఎన్.రాజు, గాజువాక తహశీల్దార్ శ్రీవల్లి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పరదేశ అమ్మ వారి దేవస్థానంలో వేడుకలు

**- ఎమ్మెల్యే సుందర విజయ్ కుమార్**



**అచ్యుతాపురం,జూలై 30 (ఆంధ్రపత్రిక):** మండలంలోని అరబుపాలెం గ్రామంలో గల శ్రీ పరదేశ అమ్మ వారి దేవస్థానంలో పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరవిజయ్ కుమార్ గ్రామ సర్పంచ్ బోడ్డేడ శ్రీనివాసరావు పాలసంఘం అధ్యక్షుడు బోడ్డెడ గంగాధర్ తదితరులు ఎమ్మెల్యే సుందరవిజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.వివిధ గ్రామాల నుండి వేలాది మందిగా భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరశురాం ప్రధాన కార్యదర్శి కాలా చంద్రమోహాన్ వి.సరోజిని, పాల్గొన్నారు. జనసేన కార్యకర్త కొయిలాడ చ్మైతన్య జన్మదినం కావడంతో పరదేశ అమ్మవారి ఆలయ సమీపంలో చ్మైతన్య బర్త్డే వేడుకలను ఎమ్మెల్యే సుందరవిజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విధ్యార్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొడ్డి బుజ్జి, యల్లపు సంతోష్, కోయిలాడ గంగాధర్, బొడ్డేడ రాజేంద్ర, టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది నామినేషన్లు

**-జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్**



**విశాఖపట్నం, జూలై 30 (ఆంధ్రపత్రిక):**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థాయి సంఘం ఎన్నికలకు నామినేషన్ వేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్ వేసిన వారిలో అక్రమాని రోహిణి, రెయ్యి వెంకటరమణ, ఇమ్రాన్ మహమ్మద్, జె.బిపిన్ కుమార్ జైన్, ముర్రు వాణి, శరగడం రాజశేఖర్, బొమ్మిడి రమణ, నొల్లి నూకరత్నం, గల్లా పోలిపల్లి, పిల్లా మంగమ్మ, బల్లా శ్రీనివాసరావు, లక్ష్మీబాయి పులి, గొలగాని వీరారావు, విల్లూరి భాస్కరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, సాడి పద్మావతి, నక్కెళ్ళ లక్ష్మి, తోట పద్మావతి, కరజాడ వెంకట నాగ శశికళ, పల్లా అప్పలకొండ సభ్యులు ఉన్నారన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను సమాచార నిమిత్తం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు. ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ల స్క్రూటినీ జరుగు తుందని తెలిపారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు 7వ తేదీన స్థాయి సంఘం ఎన్నికలు నిర్వహించడం అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు.

# అగరంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**ఐరాల,జులై 30 (ఆంధ్రపత్రిక):**సాధారణంగా ప్రజాప్రతినిధి అయిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం చాలా అరుదు. మంగళవారం అగరంపల్లి హైస్కూల్లో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కానీ ఈ ప్రజా ప్రతినిధి అలా కాదు తనను ఓటేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతా భావంతో ఉండడమే కాకుండా వారి సమస్యలు పరిష్కరించడం, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం వంటి పనులను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ చకచకా చేసేస్తున్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాదు విద్యను అభ్యసించే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే మురళీమోహన్ పెట్టారు. ఇందులో భాగంగా ఐరాల మండలం అగరంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే మురళీమోహన్ మంగళవారం మధ్యాహ్నం పర్యటించారు. పాఠశాల తరగతి గదులను చూడడమే కాకుండా బోధన ఏవిధంగా కొనసాగుతుందని ఆరా తీశారు. ఒకవైపు క్రమశిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని తెలుసుకొని ఆనందపడుతూ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విద్యార్థులకు పుస్తక సమాగ్రిని అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంను ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గిరిధర్ బాబు, పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ జడ్పిటిసి లత బాబు నాయుడు, పూర్ణచంద్ర రావు, ప్రహల్లాద నాయుడు, మురళి, ధనుంజయ నాయుడు, సాదిక్, వినోద్ కుమార్, మహేష్, సోఫా నాని, చిరంజీవి, శేషాద్రి నాయుడు, అనుష్, దయానందమందడి, సుబ్బయ్య, నియోజకవర్గంలోని ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 25న జాంపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు

**- ఆగస్టు 9న ఎన్నికల షెడ్యూల్ విడుదల.**
**- కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, జూలై 30(ఆంధ్రపత్రిక):**రాజమహేంద్రవరం ది జాంపేట కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క పాలకవర్గం ఎన్నికలు ఆగస్టు 25 న జరుపుటకు ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టు 9 న విడుదల చేయనున్నట్లు కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు. ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహణా విషయంలో షెడ్యూల్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఎన్నికలలో భాగంగా ఓటు వేసేందుకు గుర్తించే ప్రదేశాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగు కేంద్రాల ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎలక్షన్ ఆధారటి పి.ప్రశాంతి స్పష్టం చేశారు. బ్యాంకు నియమా లను అనుసరించి జూన్ 8వ తేదీ నాటికీ, అంతకు ముందు బ్యాంకు నందు చేరిన సభ్యులు ఓటు వేయుటకు అర్హులు అని తెలిపారు.జూలై 8వ తేది నాటికి వాయిదా మీరిన బకాయిదారులు ఓటు వేయుటకు అనర్హులు అని తెలియచేసారు. సంబంధిత జాబితా బ్యాంకు బ్రాంచిల యందు ప్రదర్శిం చడం జరిగిందన్నారు. జాంపేట మెయిన్, మోరంపూడి, ధవళేశ్వరం, సీతంపేట, అనపర్తి, పెద్దా పురం, కాకినాడ, గోకవరం, ఏలూరు, కొవ్వూరు నందు ప్రాధమిక ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అందుకనుగుణంగా ఆగస్టు 2వ తేదీన ప్రాధమిక ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు వారు జారీచేసిన గుర్తింపు కార్డు మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం వారు జారీచేసిన ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డు విధిగా తీసుకువచ్చి ఎన్నికలు జరిగే రోజు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. బ్యాంకు యొక్క ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి అని పేర్కొన్నారు.

**జేసియుబి ఎన్నికల ప్రక్రియలో ముఖ్య తేదీలు:**

2024 ఆగస్టు 9 ఎన్నికల నోటిస్ జారీ, ఓటర్లు జాబితా విడుదల...

ఆగస్టు 26 ఉదయం 11 నుంచి సాయంత్రం 5 నామినేషన్లు స్వీకరణ, అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితా ప్రకటన... ఆగస్టు 17న నామినేషన్లు స్క్రూటినీ, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన... ఆగస్టు 18 న ఉదయం 11 నుంచి 5 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు , అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితా ప్రకటన, గుర్తుల కేటాయింపు ఏకగ్రీవం అయిన అభ్యర్థుల వివరాలు ప్రకటన....ఆగస్టు 25 ఉదయం 8 నుంచి సా.4 గంటల వరకు పోలింగ్... ఆగస్టు 26 న ఉదయం 8.00 నుంచి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలు ప్రకటన

**ఆగస్టు 27 ఉదయం 8 నుంచి ఖాళీగా ఉన్న కో ఆప్షన్ సభ్యులు భర్తీ ప్రక్రియ....**

ఈ సమావేశంలో డిఆర్వో జి.నరసింహులు, ది.జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కార్యదర్శి /ముఖ్యకార్యనిర్వహణాధికారి మద్దాల విజయ ప్రతాప్, డిసివో డి.శ్రీరాములు నాయుడు, ఎన్నికల అధికారి ఎమ్. జనార్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మిత్రుల దినోత్సవ వేడుకలు



**మొగల్తూరు,జూలై 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో అంతర్జాతీయ మిత్రుల దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు సూర్య ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్ లో ఉపాధ్యాయునీలు వేడుకలు అత్యంత వైభవముగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా కేక్ ను కట్ చేసి అక్కడ ఉన్న అందరికీ పంపిణీ చేశారు.

# విద్యార్థులకు పెన్నుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్



**ఐరాల, జులై 30 (ఆంధ్రపత్రిక):** విద్యార్థులకు పెన్నుల పంపిణీ కాణిపాకం జెడ్.పి హైస్కూల్ నందు. మంగళవారం కాణిపాకం హైస్కూల్ నందు బొమ్మ సముద్రంకి చెందిన రిటైర్డు టీచర్ వెంకటేశులు 1200ల పెన్నులను ఎమ్మెల్యే మురళీ మోహన్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు విరాళంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదివి, ఇక్కడే ఉపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యానని తెలిపారు. విద్యార్థులంతా చిన్న నాటి నుండే క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు తెలుసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విరాళం ఇచ్చినందుకు గాను వెంకటేశులుని ఎమ్మెల్యే, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# నరసింహులు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళీమోహన్



**ఐరాల, జులై 30 (ఆంధ్రపత్రిక):**కొత్తకోట పంచాయతీ, వసంతాపురం దళితవాడకు చెందిన రిటైర్డ్ టీచర్ నరసింహులు భౌతికకాయానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ నివాళ్ళు అర్పించారు. అనారోగ్యం కారణంగా మృతి చెందిన నరసింహులు భౌతికకాయంను ఆయన నివాసం వద్ద మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే మురళీమోహన్ సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభం

**- నగరంలో తొలి దశలో మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం**
**- మలిదశలో మరో రెండు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు**
**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, జూలై 30(ఆంధ్రపత్రిక):**పేదవాని ఆకలి తీర్చేందుకు ఆగస్టు 15వ తేదీ నుంచి అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరుగుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆనుకుని ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మున్సిపల్ కమిషనర్, స్థానిక నాయకులు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాల అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. పేదవాని ఆకలి తీర్చడమే లక్ష్యంగా 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తూ అతి తక్కువ ధరకు రు. 15/-లు కే పేదవానికి మూడు పూటలా నాణ్యమైన భోజనం అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ విధానంతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో మొదటి విడతగా అన్నా క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం నగరంలో మూడు అన్నా క్యాంటీన్ లను కమిషనర్, స్థానిక నాయకులతో పరిశీలిస్తున్నామని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వలన వాటి పరిస్థితి దైనీయంగా ఉందన్నారు. ప్రజా శ్రేయస్సు కోరే నాయకులందరూ జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలో ఉన్న మూడు అన్నా క్యాంటీన్లను ఆగస్టు15వ తేదీన ప్రారంభించుకుంటున్నామన్నారు. రెండో విడతగా మరో రెండు అన్నా క్యాంటీన్లో రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఈ మేరకు కమిషనర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తో చర్చించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుండి అనేకమంది పేద ప్రజలు తమ అవసరాలు నిమిత్తం రాజమహేంద్రవరానికి వస్తారని అటువంటి వారికి ఈ అన్నా క్యాంటీన్ భోజనం అందించి వారి ఆకలని తీరుస్తుందన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చిన వారి యోగక్షేమాల తో పాటు వైద్యులు వైద్య సిబ్బంది వైద్యం అందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15న 100 అన్న క్యాంటీన్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అందులో భాగంగా రాజమహేంద్రవరంలో మూడు అన్నా క్యాంటీన్లను ప్రారంభించుకుంటున్నమన్నారు. ఇందుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ప్రారంభించుకొనే మూడు అన్నా క్యాంటీన్లలో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ తో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్ కు డిజైన్ కూడా ఇవ్వడం జరిగిందని ఇందులో ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నా క్యాంటీన్లకు వచ్చే వారందరికీ రు. 5/-లకే రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రితో పాటు డైలీ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన అన్నా క్యాంటీన్ల ను ప్రారంభించుకుంటున్నమన్నారు. రెండో విడతలో కూడా మరో రెండు లేదా మూడు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన స్థలాన్ని సేకరించెందుకు గాను అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి**

**రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని కలిసిన ద్వారకాతిరుమల మండలం టీడీపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి సుబ్బారావు..**

# గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ద్వారకాతిరుమల, జూలై 30 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని సచివాలయం.అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి వర్యులు డోలా బాల వీరాంజనేయస్వామిని ద్వారకాతిరుమల మండలం టీడీపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి సుబ్బారావు కలవడం జరిగింది. సుబ్బారావు. మంత్రితో. అనేక విషయాలు తెలుపుతూ. 2019 లో వైసీపి ప్రభుత్వం వచ్చాక డా.బి ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి. సరైన పాలన అంది ఇవ్వలేకపోయారని అందుకే ప్రజ లు కూటమి ప్రభుత్వానికి అధికారం చేపట్టారని. మాజీ సీఎం నిధులివ్వక విద్యార్థులకు భోజన పోషణ సదుపాయాల సరీగా లేక విద్యార్థులు ఆరోగ్య పరంగా అస్తవ్యస్తలకు గురైన దాకలాలు చాలా ఉన్నాయని. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు, సిబ్బందికి సరీగా వేతనాలు నెల నెలా చెల్లించక చాలా ఇబ్బంది పడ్డారని ఆయ నకు వివరించడం జరిగింది .తమరు ఈ పాఠశాలల మీద ప్రత్యేక శ్రద్ధ ప్రహించి డాబిఆర్ అంబే ద్కర్ గురుకుల పాఠశాలలకు పూర్వ వైభవం.తెస్తారని విద్యార్థుల తల్లి తండ్రులు ఆశీస్తున్నారని ఆయనను కోరడం జరిగింది. మంత్రి. మాట్లాడుతూ త్వరలోనే గోపాలపురం నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.గురుకుల పాఠశాలలకు పూర్వవైభవం తెస్తానని. కూటమి ప్రభుత్వంముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి. డిప్యూటీ సీఎం కొణిదలపవన్ కళ్యాణ్ కు.మంచి పేరు తెద్దామని సమస్యల్ని పరిష్కరించే విధంగా మన అందరి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను భక్తి భావాలతో పెంచాలి

**సహస్రావధాని గరికపాటి నరసింహారావు**



**అనకాపల్లి. జూలై 30 (ఆంధ్రపత్రిక):**పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్స వాలలో భాగంగా సోమవారం పద్మశ్రీ పురస్కార గ్రహిత మహా సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహా రావు ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు తుంది. శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమంలో శ్రీ మాత్రే నమః అనే అంశంపై ప్రవచనాలు లలిత సహస్రనామములు మొదటి వచనం శ్రీమాత్రే నమః అంశంపై ఆయన ప్రసంగించారు. తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పుడు నుండి భక్తి బావలతో పెంచాల ని, హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరు నుదురుపై కుంకుమ బొట్టు పెట్టుకోవాలన్నారు. బాల్యంలో పిల్లలను గారాబం చేయకూడదని చెట్టు మీద నుండి పడి దెబ్బ తట్టుకోలేని వాడు జీవితంలో ఎదురయ్యే దెబ్బలను తట్టుకోగలడు అన్నారు. తల్లిదం డ్రులు తమ పిల్లలు మంచివాళ్ళగా కావాలని కోరుకోవాలి కానీ గొప్పలను కోరుకోకూడదు. ప్రతి ఒక్కడు ప్రశాంతంగా జీవించగలుగుతు న్నామంటే అందుకు కారణం పంట పండించే రైతు సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం ప్రాణాలు త్యాగం చేసే సైనికు డు అన్నారు జై జవాన్ జై కిసాన్ అనే రెండు పదాలు మర్చిపో కూడదు అన్నారు. ప్రతి ఒక్కరు బాంధవ్యాలను దూరం చేసుకోకూ డదని చెబుతూ బంధానికి బాంధవ్యాలకి మధ్య నుండ వ్యత్యాసాన్ని తనదైన ప్రసంగశాలలో చెప్పి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. ధనర్జన కోసం విదేశాల్లో ఉద్యోగాలు కోసం వెంపర్లాడుతున్నారని అమెరికాలో ఇప్పటికీ 650 మంది హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యం కాదని ఆనందంగా జీవించడం ముఖ్యం అని చెబుతూ వజ్రాలు ఉన్నవాడు మరమరాలు తినే పరిస్థితి ఉండదు. మరమరా లు తినేవాడి వద్ద వజ్రాలు ఉండవని అన్నారు. ప్రతినిత్యం అమ్మవా రిని ధ్యానం చేసే వారికి మేలు జరుగు ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజం పట్ల సేవాగుణం కలిగి ఉండాలి

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**గోకవరం, జూలై 30 (ఆంధ్రపత్రిక):**ప్రతి ఒక్కరికి సమాజం పట్ల సేవ గుణం కలిగి ఉండాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, రోగులకు మంగళవారం కంబాల శ్రీనివాసరావు పెద్ద కుమార్తె, ఈతకోట అరవింద రాజ స్పందన, మనవాళ్ళు మహదేవ్ వీర్, జయదేవ్ శంకర్, పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో వారం వారం ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటానని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్య క్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వనజ, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర్ విజయ్ కళ్యాణ్, తొరం తేజ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు వరలక్ష్మి కానుక -2కు భారీ స్పందన

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**సుమారు రెండు వేల మంది మహిళల పేర్లు నమోదు**

**వల్లిసుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణమండపంలో నేడు లక్కీ డ్రా**



**కోరుకొండ, జూలై 30 (ఆంధ్రపత్రిక):**మహిళా భక్తుల్లో హైంద వ చైతన్యాన్ని తీసుకురావాలనే సంకల్పంతో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బంగారు వరలక్ష్మి కానక-2 రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి కోరుకొండ మండలం మహిళల నుండి భారీ స్పందన లభించిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్ష ణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన కోరుకొండలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్థానిక హరేరామ ఆలయం వద్ద ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు నాలుగు రోజు లు పాటు బంగారు వరలక్ష్మి కానుక-2 రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కోరుకొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కుల, మతాలకు అతీతంగా సుమారు రెండు వేల మంది శ్రీమూర్తులు తరలివచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. 31 తేదీన శ్రీ వల్లి సుబ్రహ్మ ణ్యస్వామి కళ్యాణ మండపంలో ఉద యం 9 గంటల నుంచి లక్కీ డ్రా కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని, ఈకార్య క్రమానికి పేర్లు నమోదు చేసుకున్న మహిళలందరూ తమకు ఇచ్చిన స్లిప్పులు తీసుకొని హాజరుకావాలని కోరారు. ఈ లక్కీ డ్రా లో గెలుపొందిన ఒక్కొక్కరికి 7,500 రూపాయలు విలువ చేసే ఒక గ్రామం బంగారు వరలక్ష్మి రూపన్ను ఉచితంగా అందజే స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలం దరూ తప్పక హాజరై విజయవంతం చేయాలని కంబాల శ్రీనివా సరావు కోరారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.



# కే.పీ పాలెంలో ఘనంగా పాలకావిడి మహోత్సవం

**నరసాపురం/మొగల్తూరు జూలై 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ. పాలెం నార్త్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి ఆలయ నిర్వహణ కమిటీ వ్యవస్థాపకులు యావన దామోదర్ రావు ఆధ్వర్యంలో పాల కావిడి మహోత్సవం పసుపు వస్త్రాలు ధరించి భక్తులు వైభవంగా నిర్వహించారు.

గ్రామానికి చెందిన భక్తులు కే.పీ.పాలెం నార్త్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పాదయాత్రగా సుమారుగా రెండు కిలోమీటర్లు పొడవున ముందుకు సాగి రామనపాలెం గ్రామంలో గల ఆంబోతిప్ప శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి చేరారు. ఆలయం నందు పాదయాత్ర భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

# మరింత లోతైన విచారణ జరపాల్సిందే..

**విచారణ కమిటీ సభ్యుల వెల్లడించిన నిజాలు...**

**నన్నయ్య పూర్వపు వీసీ మొక్కా జగన్నాథంపై మరో విచారణ కమిటీ....**

**విచారణ కమిటీపై మరో ఇద్దరిని నియమించిన ఉన్నత విద్యా మండలి**







**రాజమహేంద్రవరం,జూలై 30 (ఆంధ్రపత్రిక):**ప్రభుత్వ శాఖల్లో ఏవరైనా అధికారిపై అవినీతి, ఆరోపణలు వెల్లువెత్తితే ప్రభుత్వం విచారణ కమిటీని నియమించడం పరిపాటి. అయితే ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం (అక్నూ)లో పనిచేసిన పూర్వపు ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ఆచార్య మొక్కా జగన్నాథంపై వచ్చిన అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం ఆదేశాలతో ఉన్నత విద్యామండలి ఒక విచారణ కమిటీని నియమించిన సంగతి విదితమే. అయితే సదరు కమిటీ సభ్యులు విచారణ నిర్వహించిన నివేదికను కూడా ఉన్నత విద్యామండలికి నివేదించారు. అయితే ఆ నివేదికలో ఒక ఆశ్చర్యకరమైన అంశాన్ని కమిటీ సభ్యులు నివేదించినట్లు తెలుస్తుం ది. ఈ నన్నయ్య పూర్వపు వీసీ మొక్కా జగన్నాథంపై మరింత లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉందంటూ ఆ నివేదికలో పేర్కొనడం విశేషం. అయితే కమిటీ సభ్యులపై గతంలోనే అప్పటి విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఒత్తిడి చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఇద్దరు కమిటీ సభ్యులు ఇచ్చిన నివేదికలో లోతైన వివరణాత్మక విచారణ జరగాలని పేర్కొనడంపై నన్నయ్య పూర్వపు వీసీ జగన్నా థం ఏ స్థాయిలో చక్రం తిప్పుతున్నారో స్పష్టమౌతుంది. అలాగే నన్న య్య పూర్వపు వీసీ జగన్నాథంపై ఉన్నత విద్యామండలికి ఫిర్యాదు చేసిన ఇదే విశ్వవిద్యాలయంలో పూర్వపు ఓఎస్డిగా చేసిన ఏఎస్బిఎ స్ సాంకృత్యాయన్ పైన కూడా రాజకీయా వర్గాల నుండి కొంత మంది న్యాయవాది వర్గాల నుండి కూడా ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తు ంది. తూర్పుగోదావరి జిల్లాలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వపు వీసీగా పని చేసిన డాక్టర్ మొక్క జగన్నాథం పై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విధితమే. పూర్వపు వీసి మొక్క జగన్నాథం, నన్నయ్య విశ్వవిద్యాలయంలో పనిచేసే కొందరు అధికారులు అనేక అవకతవకులకు పాల్పడినట్లు ఇదే విశ్వవిద్యాల యంలో పూర్వపు ఓఎస్డిగా చేసిన ఏఎస్బిఎస్ సాంకృత్యాయన్ ఉన్నత విద్యా మండలకి రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సాంకృత్యాయన్ ఫిర్యాదులోని కొన్ని ప్రాథమిక అంశాలు వాస్తవానికి దగ్గరగా ఉండడంతో ఉన్నత విద్యా మండలి స్పందించి నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వపు వీసి మొక్క జగన్నాథంపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఎంక్వైరీ కమిటీనీ నియమించింది. ఈ కమిటీలో జి.వి. ఎస్.ఆర్. ఆంజనే యులు, ఎన్.వి.రెడ్డి. ఎన్.వి.రెడ్డిలను నియమించింది. ఉన్నత విద్యా మండలి నుండి జారీ అయిన ఆదేశాలు అందిన రోజు నుండి 15 రోజులలోపు దాని నివేదికను సమర్పించాలంటూ అప్పట్లో ఆదేశాలు జారీ చేశారు. కమిటీకి అయ్యే ఖర్చును కూడా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం నిధుల నుండి భరించాలం టూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే వీరిద్దరూ ఇచ్చిన నివేదికలో అక్నూ పూర్వపు వీసీ మొక్కా జగన్నాథంపై మరింత లోతైన విచారణ నిర్వహించాలని నివేదించారు. దీనిపై ఉన్నత విద్యా మండలి మరో ఇద్దరిని విచారణ అధికారులుగా నియమించింది. వీరిలో గుంటూరుకు చెందిన మాజీ న్యాయమూర్తి ఎం.చలపతిరావు, కడప యోగివేమన యూనివర్శిటీలోని మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ డిపార్టుమెంట్కు చెందిన ప్రొఫెసర్ ఎం.వి. శంకర్లను నియమించారు. వీరి విచారణ కూడా 15రోజుల్లో సమర్పించాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది.

**పూర్వపు వీసీ మొక్క జగన్నాథంపై గతంలో వచ్చిన ఆరోపణలు ఇవే..**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈసీ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) ఆమోదం తీర్మానాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అవుట్ సోర్సింగ్ ముసుగులో ఉద్యోగాలు భర్తీ, ఈసీ సమావేశంలో ప్రస్తావ న లేకుండా కాంట్రాక్ట్ పనులు కేటాయింపు, నిధులు దుర్విని యోగం, ఇష్టారాజ్యంగా స్పాట్ వాల్యూషన్ ప్రక్రియ వంటి పలు అంశాలు ఉన్నాయి. ల్యాబ్ పరికరాల కొనుగోళ్లలో అవకవతకాలు, విశ్వవిద్యాలయంఖాతాల నుండి లక్షలాది రూపాయలు ఉపసంహ రణ, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, మరమ్మతులు పేరిట నిధులు దుర్వినియోగం, ల్యాబ్ పరికరాల సరఫరాకు డమ్మీ కొటేషన్ల తో అక్రమాలు, ప్రయివేట్ కాంట్రాక్టర్ని యూనివర్శిటీ ఇంజనీర్గా నియమించడం, ఖేల్ ఇండియా నిధుల్లో గోల్మాల్, వసతి గృహాల నిర్మాణం కోసం వేసిన టెండర్లను తెరవకుండానే రద్దు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా బోధనేతర, బోధన సిబ్బంది నియామకాల్లో అక్రమాలు వంటి పలు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై పూర్వపు ఓఎస్డి సాంకృత్యాయన్ ఉన్నత విద్యామండలికి, ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు కూడా చేశారు. సదరు ఓఎస్డి ఫిర్యాదు నేపథ్యంలో ఉన్నత విద్యామండలి విచారణకు చేపట్టింది. అయితే ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటూ సదరు ఓఎస్డిని ఓ మహిళా న్యాయవాదితో పాటు అక్నూ పూర్వపు వీసీ మొక్కా జగన్నాథం బంధువులు, అదే సామాజక వర్గానికి చెందిన కొందరు నగర ప్రముఖులు కూడా ఆయనపై ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుంది.



# శ్రీరంగపట్నంలో బొడ్డుకు ఘన సత్కారం

**కోరుకొండ, జూలై 30 (ఆంధ్రపత్రిక):**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరికి శ్రీరంగపట్నం మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ గ్రామ టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి జాతర పురస్కరించుకొని గ్రామానికి విచ్చేసిన వెంకటరమణ చౌదరి ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంత రం గ్రామస్తులు ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లా డుతూ, కళాకారుల పుట్టినిల్లుగా ఈ గ్రామాన్ని అభివర్ణించారు. నిత్యం ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటారని తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో కళాకారుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తనకాల నాగేశ్వరావు, కంటే కేశవరా వు, జిల్లా తెలుగు అధ్యక్షులు కందుల బాబు రాయుడు, మళ్ళ అప్పలనరసారావు, బుద్ధ బ్రహ్మాజీ, సూరి శెట్టి మహేష్, దాడి శ్రీను, భీశెట్టి శ్రీను, ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దాల కృష్ణారావు, పెంటకోట బ్రహ్మం, సూరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో బొడ్డు వెంకటరమణ చౌదరికి అమ్మవారి ఫోటో బహుక రించారు. ఆటో యూనియన్ అధ్యక్షులు యల్లపు బాబి, పెనకటి శివాజీ, తనకాల వెంకటరమణ, మద్దాల అప్పలరాజు, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అన్నదానం

**కూనవరం, జూలై 30 (ఆంధ్రపత్రిక):**మండలం, గురుకుల పాఠశాల నందు గోదావరి వరదల్లో చిక్కుకొని, తల దాసుకుంటున్న, 300మంది, కూనవరం, టేకులబోరు, గ్రామాల వరద బాధితులకు, కృష్ణార్జున ఫౌండేషన్, కె.అర్జునరావు, ద్వారా అన్నదాన కార్యక్రమం, చేయటం జరిగింది. కార్యక్ర మంనకు ముఖ్య అతిథిగా, కూనవరం పోలీసు అధికారి, శ్రీనివాసరావు, నోముల రామారావు, కిసాన్ మోర్చ రాష్ట కార్య దర్శి, సమరసత, శ్రీనివాస్, నోముల సత్యనారాయణ, కిసాన్ మోఆర్చ జిల్లా ప్రధాన రహదారి, కరక పవన్, మండల కన్వీనర్, ముఖ్యులు పాల్గొన్నారు.

# యంత్రంతో వరినాట్లు వేస్తే ఉపయోగాలివే : ఏఓ



**కె.కోటపాడు, జులై 30 (ఆంధ్రపత్రిక):**నాట్లు ఉడుపు యంత్రం ద్వారా వరినాట్లు వేసుకున్నట్లయితే రైతులకు ఖర్చు తగ్గడంతోపాటు దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.వి.సోమ శేఖర్ చెప్పారు. మంగళవారం ఆయన మండలంలో వరినాట్లు క్షేత్రాలను సంద ర్శించారు. దీనిలో భాగంగా రొంగలినాయుడు పాలెం గ్రామంలో రైతు కర్రి మనోజ్ బాబు పొలంలో వరి ఉడుపు యంత్రంతో నాట్లు వేస్తున్న పద్ధతిని అయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లా డుతూ మొక్కకి మొక్కకి నడుమ, అలాగే వరుసకు, వరుసకు మధ్య దూరంతో ఈ యంత్రం నాట్లు నాటుతుందన్నారు. దాని వల్ల వరిమొక్కలకు గాలి, వెలుతురు తగిలి చేలు బాగాఎదుగుతాయని అయన చెప్పారు. ఈ విధంగా నాట్లు వేసుకుంటే ప్రతి దుబ్బుకి 60 నుంచి 80 పిలకలు వస్తాయని, ఒక ఎకరం లో 2:00 నుంచి 3:00గంటల్లో నాట్లు వేసుకోవచ్చని తెలిపారు. అలాగే మనకు కావలసిన లోతులో నాట్లు వేసేందుకు నారుదుబ్బులను యంత్రంలో అడ్జస్ట్ చేసుకోవచ్చని చెప్పారు. ఎకరంలో వరి నాట్లు వేసేందుకు నాలుగు లీటర్ల పెట్రోల్ ఖర్చవుతుందని తెలిపారు. అలాగే ఈ పద్దతిలో నాట్లు వేయాలంటే నారు మడిని తయారు చేసు కోవడం కీలకమన్నారు. అలాగే దమ్మును పవర్ టిల్లరుతో లేదా మినీ ట్రాక్టరుతో చేసుకోవాలని వివరించారు. పెద్ద ట్రాక్టరుతో దమ్ము చేసుకోకూడదని రైతులకు వ్యవసాయ అధికారి సోమశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు కృష్ణవేణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రతిభ" కనబర్చిన విద్యార్థులకు "నరసింహరాజు" ప్రోత్సాహం



**కె.కోటపాడు, జులై 30 (ఆంధ్రపత్రిక):** పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఏటాలాగే ఈ సంవత్సరం కూడా నరసింహరాజు నగదు బహుమానంతో ప్రోత్సాహించారు. సన్మానాలుతో సత్కరించారు. మండలంలోని చౌడువాడ జడ్పీ హై స్కూల్ లో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు సాధించి మండలంలో పదిఫలితాలలో టాపర్సుగా నిలిచి, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశం పొందిన పాచిల లోష్ణవిని, మండల స్థాయిలో మూడవ స్థానం సాధించిన తరుణ్ ని, పాఠశాలలో తృతీయ స్థానం పొందిన కృష్ణంరాజుకు రూ.10,000లు, రూ.6,000లు, రూ.4,000లను చౌడువాడ జడ్పీ హైస్కూల్లో మంగళవారం మాజీ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతిభను ప్రోత్సహిస్తున్న చౌడువాడకు చెందిన నరసింహరాజును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికార్లు కూనిరెడ్డి సత్యన్నారాయణ, డి.వి.డి.ప్రసాద్, హెచ్.ఎం.బోకం సన్నిబాబు, ఎంపీటీసీ సభ్యుడు వై.రాజేష్, రిటైర్డ్ ఎంఈఓ వర్మ, హెచ్.ఎం.బోకం సన్నిబాబు, ఉపాధ్యాయులు రాళ్లపల్లి దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు వినరా సారూ...!




**అచ్యుతాపురం,జులై 30 (ఆంధ్రపత్రిక):** అక్రమణాలకు గురైన స్థలం గురించి అనకాపల్లి కలెక్టర్కి అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామ కాపురస్తులు వర్రి.నర్సింహరాజు తండ్రి పేరు నాయడు (లేటు) వినతి పత్రం అందచేశారు. దాని లో గెడ్డా పొరంబోకు స్థలం సుమారు 2-95 సెం.మీ సర్వే నెం- 110లో కృష్ణమ్మ బంద నుంచి బొట్టవాడి చెరువు వరకు గొంప. నరసింహనాయుడు తండ్రి అచ్చిబాబు (లేటు) అనే వ్యక్తి ఆక్రమించ డం జరిగిందని ఆ స్థలంలో కొబ్బరి, అరటి, మామిడి నాటి సాగు చేస్తున్నారని చెప్పారు. అలాగే మరొక సర్వే నెం..లో 2.90 సెం..లు శ్రీనివాసుని కొండ నుంచి నలమారమ్మ చెరువు వరకు గల గెడ్డను మూసి వేసి గెడ్డలో లేఅవు ట్స్, ఇల్లులు, మొక్కలు వేశారు. దీనివలన ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుండటం వల్ల మరియు వర్షం నీరుకి ఆటంకం కలుగుతుండటం వలన ఈ రెండు సర్వే నెంబర్లో గల భూమిని రెవెన్యూ వారి ఆధీనం లోకి తీసుకోవలసిందిగా ఆ వినతి పత్రంలో అందచేశారు. ఈ అక్రమాలు గతంలో ఉన్న సర్పంచ్ హాయాంలో జరిగాయని దానిలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో వర్రి నరసింహరాజు, వర్రి మణీంధ్ర, వర్రి పేరునాయుడు, కొండ్రపు చినసాయుడు, చుక్క కృష్ణ, వర్రి వెంకినాయుడు, ఎస్.రమణ, కాకినాడ కనకేశ్వరరావు, బండారి నరసింహ మూర్తి తదితరులు పాల్గొని కలెక్టర్కి పిర్యాదు పత్రం ఇచ్చి తమ గోడును వెల్లబుచ్చుకున్నారు.

## ముఖ్యమంత్రి గారు మమ్మల్ని పట్టించుకోండి ...

# అక్రమ రవాణా బాధిత మహిళల వినతి



**విజయవాడ, జులై 30(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధం పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమరవాణా బాధిత మహిళలకు నష్టపరిహారం అందిఒచడం తో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి అందే లా చేసి కమ్యూనిటీ ఆధారిత పునరావాసం పేరుతో ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించాలని అక్రమరావాణా బాధిత మహిళల రాష్ట్ర సమాఖ్య – "విముక్తి" అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి అపూ ర్వ, పుష్పకుమారిలు కోరారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో భాదిత మహిళలు తో సమావేశం జరిగింది... ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశం లో విముక్తి రాష్ట్ర నాయకులు శ్రీమతి అపూర్వ , పుష్ప కుమారి మాట్లాడుతూ అక్రమ రవాణా నిరోధం తో పాటు బాధిత మహిళల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం శాఖ మంత్రి శ్రీమతి అనిత దృష్టి సారించా లని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మానవ అక్రమరవాణా నిరోధించడం కోసం 13 జిల్లాల్లో13 మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ (ఏహెచ్ టి యు) లను ఏర్పాటు చేసి వాటికి పోలీస్ స్టేషన్ హెూదా కల్పించినా నేటికీ ఏ ఒక్క ఏహెచ్ టియు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నేరుగా నమోదు చేయలేదని అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లు తమ వద్ద ఉన్న మిస్సింగ్ పిల్లలు, అక్రమ రవాణా కేసులు ఈ మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ బదిలీ చేయవలిసి ఉందని, ఆ కేసులు ను ఏహెచ్ టి యు లు స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాలని కాని అలా జరగడం లేదని ఫలితంగా ఆ కేసులు విచారణ నీరుగారి పోతుందని, గత 5 ఏళ్ళుగా కనీసం 10 శాతం మంది ముద్దాయిలకు శిక్షలు కూడా పడడ ం లేదని విముక్తి నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి ఏ హెచ్ టి యు లను పటిష్టపరిచి రాష్ట్రంలో అక్రమ రవాణా నిరోధక చర్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు. జాతీయ నేర గణాంకాల శాఖ (ఎన్.సి.ఆర్.బి) లెక్కల ప్రకారం 2019 నుంచి 2022 వరకు రాష్ట్రంలో 1432 మంది మహిళలు, బాలికలను వ్యభిచార గృహాలనుంచి కాపాడారు. అయితే వీరికి అందాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందలేదు. పునరావాస కార్యక్రమాలు, నష్టపరిహారం అందించడంలో ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి . ముఖ్యంగా నల్సా ( నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ) వారు 2015 లో రూపొందించిన పథకం ప్రకారం రెస్క్యూ అయిన ప్రతి మహిళకు లేదా బాలికకు లక్ష రూపాయల నుంచి 8 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి. అదేవిధంగా జీవో ఎంఎస్ నెంబర్ 28 ప్రకారం రెస్క్యూ అయిన బాధితులకు 20వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలి కానీ నేటికీ ఐదు శాతం మందికి తప్పితే మిగిలిన వాళ్ళకు ఎవరికీ ఆర్థిక సహాయం అందలేదు. బాధిత మహిళలు, బాలికలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ, వారికీ నిర్బంద షెల్టర్ హెూమ్ ఆధారిత పునరావాసం కాకుండా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం పేరుతో ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించాలని విముక్తి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కొత్త రాష్ట్ర ప్రభుత్వం అయినా తమ సమస్యలను పరిష్కరించి.. సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ క్రింది డిమాండ్స్ పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరడం జరిగింది.

**విముక్తి డిమాండ్స్:** సెక్స్ వర్కర్లను అనధికారిక కార్మికులుగా పరిగణించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అనధికారిక కార్మికులుకు అందించే అన్ని సంక్షేమ పథకాలు వీరికి అందించాలి. వ్యభిచారం మరియు అక్రమ రవాణా నుండి బయటపడేవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలి.వ్యభిచారం మరియు అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి రక్షణ, సంక్షేమం, నష్ట పరిహారం కోసం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా వారు ప్రయో జనాలను పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్తుల వలె షెల్టర్ హెూమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచకూడదు. అందుకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ-ఆధారిత పునరావాసం యొక్క సమర్థవంతమైన వ్యవస్థ ద్వారా సమాజంలో వారు జీవించేలా చర్యలు చేపట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా భాదిత మహిళలు కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ మరియు అమలు కోసం ఏర్పాటు చేసిన కమిటీలలో సెక్స్ వర్కర్లు మరియు అక్రమ రవాణా నుండి బయటపడిన వారి ప్రతినిధులను నియమించాలి.

## జీ తెలుగు సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ మన రాజమండ్రి, విజయవాడలో!




**అమరావతి, జులై 30(ఆంధ్రపత్రిక):** విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. . ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోంది. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. రాజమండ్రిలో ఆగస్టు 03న కలామ్ జూనియర్ , డిగ్రీ కాలేజ్, కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్, మెయిన్ రైల్వేస్టేషన్ ఎదురుగా, ఆగస్టు 04న విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్, గురునానక్ కాలనీ, పటమట హైస్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపంలో ఆడిషన్స్ జరగనున్నాయి. వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించవచ్చు.

**ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ని మిస్ కావద్దు!**

అంతేకాదు ఔత్సాహికులు ఆగస్టు 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కి వాట్సాప్ లేదా ztsaregamapa@zee.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!

## విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారులు

# ఆకస్మిక దాడులు



**విజయవాడ, జులై 30(ఆంధ్రపత్రిక):** విజయవాడ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈ 3 కాంప్లెక్స్ నందు ఈట్ స్ట్రీట్ లోని ఫుడ్ జైల్ పంజాబీ తడఖా ఆల్ఫా అరేబియన్ ఫుడ్ తదితర రెస్టారెంట్ లపై ఆకస్మికంగా నేడు ఉమ్మడి కృష్ణాజిల్లా అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ షేక్ గౌస్ మొహిద్దీన్ నేతృత్వంలో దాడులు నిర్వహించారు. పది వేల రూపాయల విలువ గల సుమారు 20 కేజీలు పైగా నిల్వ ఉన్న మాంసహారాన్ని, శాఖహారాన్ని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం బిర్యానీ రైస్ శాంపిల్స్ సేకరించారు. సీజ్ చేసిన మొత్తం ఆహారాన్ని ఫినాయిల్ ద్వారా పూర్తిగా ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ షేక్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ హెూటల్స్ రెస్టారెంట్లను, ఆహార పదార్థాలు తయారు చేసే పరిశ్రమలు కూడా లైసెన్స్ పొంది, ఫుడ్ సేఫ్టీ వారు విధించిన నియమ నిబంధనలు కనుగొనంగానే ఆహార పదార్థాలను విక్రయించాలని తెలిపారు. లేనియెడల కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని కావున హెూటల్ నిర్వాహకులు కచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్ చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్య బాబోయ్ అద్వానంగా ముసునూరు రోడ్డు

### హడలెత్తిపోతున్న ప్రయాణికులు



**నూజివీడు ,జులై 30(ఆంధ్రపత్రిక):** నూజివీడు - ముసునూరు రోడ్డు అంటేనే ప్రయాణికులు హడాలెత్తి పోతున్నారు.నూజివీడు నుండి వేల్పుచర్ల వరకు రోడ్డు విస్తరణ పనుల 47 కోట్ల ప్యాకేజి పనులు గత నాలుగేళ్లుగా సాగుతునే ఉన్నా యి. ప్యాకేజీ పనుల్లో ప్యాకేజీ పనులలో భాగంగా పది కిలోమీటర్ల ముసునూరు రోడ్డు కూడా ఉండ టంతో కనీసం ప్యాచ్ వర్కు లకు సైతం ఈ రోడ్డు నోచుకోవడం లేదు. సింహాద్రిపురం, పోతురెడ్డిపల్లి పరిధిలో ఈ రోడ్డు మరింత అద్వానంగా మారింది. సింహాద్రిపురం సెంటర్లోనే రోడ్డు ఎక్కడి కక్కడే లేచిపోయి గుంటలు పడి వర్షం నీరు, డ్రైనేజీ నీరు చెరువులా పట్టి దర్శనమిస్తుంది. రోడ్డుపై చెరువులా పట్టివున్న నీటిలో ఇటీవల పోతమట్టి పోయడంతో ఆ ప్రాంతం మరింత దుర్భరంగా మారి వాహనాలు ఆ బురద మట్టిలో కూరుకు పోతున్నాయి. మట్టిలో కూరుకు పోయిన వాహనాలను జేసిబీలు, ట్రాక్టర్లతో తీసే క్రమంలో రోడ్డుపై ఎక్కడి కక్కడ తవ్వేసి ఆలా వదిలేయడంతో రోడ్డు మరింత అద్వానంగా మారి ప్రయాణికులు నరక యతనని అనుభ విస్తున్నారు. అద్వానంగా రోడ్డు ఈ విధంగా దర్శన మిస్తున్నప్పటికి అటు అధికారులు పట్టించుకోక పోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెయ్యని పనులకు నష్టం వచ్చిందని రోడ్డు పక్కన ఉండే పచ్చని భారీ వృక్షాలను సైతం తేగ నరికి అమ్ముకొని సబ్ కాంట్రాక్టర్ లక్షలు కూడబెట్టు కున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సబ్ కాంట్రాక్టర్ నాయకుడు కావడంతో పనులు నాలుగేళ్లుగా నిలిపివేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతుంది. సబ్ కాంట్రాక్టర్

## గొల్లపల్లిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం




**నూజివీడు ,జులై 30(ఆంధ్రపత్రిక):** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో స్నేహితుల దినోత్సవము జరపటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర మాట్లాడుతూ స్నేహం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య నిస్వార్థ బంధం . మంచి స్నేహితుడు కలిగి ఉండటం అనేది దేవుని ఆశీర్వాదం. స్నేహం అనేది ఒక అంకితమైన సంభందం. చదువుకునే మంచి స్నేహితుడని ఏర్పాటు చేసుకోవాలి. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుని లక్ష్మి గారు మాట్లాడుతూ మంచి వ్యక్తులకు చాలా మంది స్నేహితులు నుసంపాదించుకుంటారు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2011లో అంతర్జా తీయ స్నేహ దినోత్సవాన్ని ప్రకటించింది. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము జులై 30న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది మన జీవితాలను సుసంపన్నం చేసే స్నేహాలను గుర్తించి ఆదరించడానికి అనువైన అవకాశాన్ని అందిస్తుంది. కృష్ణుడు, కుచేలుడు ధనిక, పేద భేదం లేకుండా మంచి స్నేహితులుగా ఉండేవారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు విఠల్ బాబు మాట్లా డుతూ,మత ,వర్గ, ప్రాంతీయ తత్వం లేకుండా అందరూ కలసి ఉండాలని కలిసి జీవించాలని కోరారు. హిందీ ఉపాధ్యాయిని మల్లేశ్వరి మాట్లాడుతా జీవితంలో గొడవలు పడకుండా స్నేహపూర్వకంగా మెలగాలని మంచి స్నేహితులను జీవితంలో సంపాదించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులకు చెప్పలేనివిషయాలను స్నేహితుడుకు మాత్రమే చెప్పగల్గుతామని తెలిపారు. విద్యార్థుల మధ్య గొడవలు పడకూడదని అందరి కలసి మెలసి ఉండాలని కోరారు. స్నేహం అనేది ఒంటరితనాన్ని తగ్గిస్తుందని తెలిపారు.

ఈ సృష్టిలో రక్త సంబంధం లేకుండా మనకోసం ఆలోచించే భందమే స్నేహితుల దినోత్సవం అని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరు నొకరు స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెల్పుకొనుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు జల్దులక్ష్మి, మల్లేశ్వరి ,కృష్ణవేణి, మనోహారం, కోటేశ్వరమ్మ, సౌజన్య ,విఠల్ బాబు, సౌకారవి ,మోహన్ రావు, బాలు ,పుల్లారావు నాన్ టీచింగ్ సిబ్బంది ధనలక్ష్మి ,రవి ,మరియమ్మ, నారాయణ పాల్గొన్నారు.

## గత ఆరేళ్లలో ఒక్క రూపాయి కూడా జీతాలు పెంపు లేని

# గ్రామ రెవెన్యూ సహాయకులు



**విజయవాడ, జులై 30(ఆంధ్రపత్రిక):** కనీసం రేషన్ షాపులకు బియ్యం రవాణా చేసే ఆపరేటర్ ( ఎం.డి.యూ ఆపరేటర్లు) కంటే తక్కువ వేతనాలు పొందుతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు జీతాలు పెంచకపోగా 2018 నుండి 2021వరకు చెల్లిస్తున్న డి.ఎ ను వెనక్కు తీసుకున్న గత ప్రభుత్వం . వెనక్కి తీసుకున్న డి.ఎ డబ్బులు తిరిగి చెల్లించాలి. రెవెన్యూ శాఖకు పట్టుకొమ్మగా ఉన్న గ్రామ స్థాయి వ్యవస్థలో ఇరవై నాలుగు గంటలూ విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులే... గ్రామ రెవెన్యూ సహాయకులు నూతన ప్రభుత్వం లో కష్టాలు తీరుతాయన్న నమ్మకంతో గ్రామ రెవెన్యూ సహాయకులు... బొప్పరాజు, గరికపాటి బ్రహ్మయ్య. అనేక దశాబ్దాలుగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు గత ప్రభుత్వ హయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, వారికి సంబంధించిన అనేక న్యాయమైన డిమాండ్లు ప్రధానంగా గత ఆరు సంవ్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతాలు పెరగకుండా, సమస్యలన్నీ అపరిష్కృతంగానే ఉండిపోయాయని , వాటిని పరిష్కరించాల్సిందిగా ఈ రోజు ఉదయం 30.07.2024 (మంగళవారం) రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ రాష్ట్ర సచివాలయంలో ఏ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన బొప్పరాజు మరియు ఏ.పి.గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం పక్షాన గరికపాటి బ్రహ్మయ్య ఇతర రాష్ట్ర నాయకులు కలిసి వారికి సమస్యలపై విన్నవించి, వినతి పత్రం సమర్పి ంచా రు. వినతి పత్రాలు సమర్పించిన వాటిలో ప్రధానంగా రాష్ట్రంలో అతి తక్కువ వేతనం పొందుతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు అనేక సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకులు నెలకు కేవలం రూ. 1700/- లు గా గౌరవ వేతనం పొందుతుండగా, 2011 లో రూ. 3000/- లకు పెంచగా, తిరిగి నాలుగు సంవ త్సరాలకే అనగా 2014 లో 6500/- కు పెంచారు. వెంటనే మరో నాలుగు సంవత్సరాలకు అనగా 2018 లో గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో రూ .10,500/- లకు పెంచారు. కానీ, గత ఆరు (6) సంరాలుగా ఒక్క రూపాయి కూడా జీతాలు పెంచకుండా గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులు కు తీవ్ర అన్యాయం చేసింది. ఇక్కడ ప్రధానంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే...రెవెన్యూ శాఖలోనే, కేవలం నెలకు 15 రోజులపాటు రేషన్ షాప్ లకు బియ్యం పంపిణీ చేస్తున్న వాహన ఆపరేటర్లకు చెల్లించే జీతం (21,000/-) కన్నా, అతి తక్కువ వేతనాన్ని 24 గంటలూ పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకులు కేవలం రూ౹౹ 11,100 రూపాయలు జీతం పొందుతున్నారు. గత ప్రభుత్వ హయంలో అనేకసార్లు ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో చెప్పినప్పటికీ గ్రామ రెవెన్యూ సహాయకులకు ఎలాంటి సహా యం జరుగక పోగా.... 2018 నుండి 2021 వరకు చెల్లించిన కరువు భత్యాన్ని వారి జీతాల నుండి షుమారు 13.44 కోట్లు రికవరీ చేయడం దారుణం కరువు భత్యంను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఏ.పి.జే.ఏ.సి.పక్షాన చేసిన 92 రోజుల ఉద్యమంలో ప్రాధాన్యఅంశంగా తీసుకోవడమైంది. ఉద్యమ ఫలితంగా 2024 వ సం. ఫిబ్రవరిలో గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులు కరువు భత్యాన్ని పునరుద్దరిస్తూ రూ.500/- మంజూరు చేస్తూ వేతనం తొపాటు చెల్లిస్తున్నారు. కావున, 2018 నుండి 2021 వరకూ చెల్లించిన కరువు భత్యాన్నీ రికవరీ చేసినందున, చాలి చాలని జీతంతో బ్రతుకున్న చిరుద్యో గులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించి, వారందరినీ ఆదుకోవాలనీ కోరుచూ రెవెన్యూ శాఖా మాత్యులు కి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన వినతిపత్రం సమర్పించడమైనది. అదేవిధంగా రెవెన్యూ శాఖలో గ్రామస్థాయి వ్యవస్థలో ఏళ్ల తరబడి కీలకంగా ఇరవై నాలుగు గంటలూ విధులు నిర్వహిస్తూ, ఉన్నత విద్యావంతులుగా ఉండి పదోన్నతులు పొందడానికి అర్హతలున్నప్పటికీ సరైన quota లేనందున చాలా మంది ఏళ్ల తరబడి వి. ఆర్.ఏ లగానే మిగిలి పోతున్నారు. కనుక, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం ఉన్న కోటా పెంచి, నైట్ వాచ్మెన్, ఆఫీసు సబార్డినేటు, చైన్మెన్, గ్రామ రెవెన్యూ అధికారి గ్రేడ్-II పోస్టులలో సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలని కోరుచూ వినతి పత్రం సమర్పించడమైనది. అలాగే, అనారోగ్యం దృష్ట్యా పనిచేయలేకపోతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు స్థానాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వాళ్ళ వారసులను అనగా "నామినీ గ్రామ రెవెన్యూ సహాయకులను గ్రామ రెవెన్యూ సహాయకులుగా నియమించి అనేక సంలు గా నిర్లక్ష్యానికి గురి కాబడిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గౌ ౹౹రెవెన్యూ శాఖామాత్యులు గారికి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన వినతి పత్రాలు సమర్పించడమైనది. రాష్ట్రంలోని వేలాది మంది గ్రామ రెవెన్యూ సహాయకులు గత ఆరు సంవ్సరాలుగా తీవ్రంగా నష్టపోయారని, వారందరూ నూతన ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని, ప్రభుత్వం వీరి సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.పైన తెలిపిన అన్ని విషయాలు పై సావధానంగా ఆలకించిన గౌ౹౹ రెవెన్యూ శాఖామాత్యులు చాలా సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా ప్రతి అంశపై అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని, ప్రధానంగా తహశీల్దార్/ ఆర్.డి .ఓ కార్యాలయాల వాచ్మెన్ ల నియామకం లాంటి ఒకటి రెండు విషయాల్లో వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇంజనీరంగ్ తుది విడతలో

# 17,575 సీట్లు భర్తీ

### మిగిలి ఉన్న సీట్లు 18,951

### సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార



**విజయవాడ, జులై 30(ఆంధ్రపత్రిక):** ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా మంగళవారం తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఆగస్టు 3 లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళా శాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అయ్యాయని వివరించారు. కన్వీ నర్ కోటా కింద 24 విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 69 81 సీట్లు ఉండగా, 6153 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 214 ప్రవే టు కళాశాలల్లో 1,24,324 సీట్లు ఉండగా, 1,06, 324 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7950 సీట్లు ఉండగా, 7826 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 247 కళాశాల ల్లో 1,39,254 సీట్లు ఉండగా, 1,20,303 సీట్లు భర్తీ అయ్యాయని, 18, 951 సీట్లు ఉన్నాయని గణేష్ కుమార్ వివరించారు.

## విద్యార్థులకు స్టూడెంట్స్ కిడ్స్ పంపిణీ



**కలిదిండి, జూలై 30 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులు అందరూ ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్స్ కిడ్స్ ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిడ్స్ ను ఉపాధ్యాయులు గ్రామ పెద్దలతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనమును పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో నాగిడి వీరబ్రహ్మం అంద్రాజు దుర్గారావు నల్ల మోతి వెంకటేశ్వరరావు తిరుమణి పాండురంగారావు తిరుమణి గోపాలకృష్ణ మోకా రాంబాబు ఒడుగు గణపతి తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు దున్న సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు ఎన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బెరాకా ప్రార్థనా మందిర వ్యవస్థాపకులు

## బి. సత్యనారాయణ కన్నుమూత



**మచిలీపట్నం,జూలై 30 (ఆంధ్రపత్రిక):** బెరాకా ప్రార్థనా మందిర వ్యవస్థాపకులు, దైవ సేవకులు, బ్రదర్. బి. సత్యనారాయణ సోమ వారం ఉదయం మహిమా ప్రవేశం చేశారని వారి కుమారుడు బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ తెలియజేశారు. దైవ సేవకులుగా విశిష్ట ఖ్యాతిని ఆర్జించిన సత్యనారాయణ పేదల కు, అన్నార్తులకు, సాయం కోరి వచ్చిన వారికి చేయూతనందించి విశిష్ట వ్యక్తిగా ఖ్యాతి ఆర్జించారు. వీరి మరణం పట్ల వెలుగు ఫౌం డేషన్, మైత్రి ఫౌండేషన్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రము ఖులు, సంతాపం వ్యక్తం చేశారు.వీరి పార్థివదేహం ప్రజా సందర్శ నార్థం మంగళవారం ఉదయం 11 గంటల నుండి జిల్లా కోర్టు సెంటర్ నందు ఉన్న బెరాకా ప్రార్థనా మందిరం నందు ప్రజల సందర్శనార్థం ఉంచబడునని,గురువారం మధ్యాహ్నం నుండి అంతి మయాత్ర నిర్వహించడం జరుగుతుందని వారి కుమారుడు బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఏ.పీ.ఎం.పి.ఏ.జిల్లా కన్వీనర్ రాయవరపు ప్రభాకర్

### కో -కన్వీనర్లుగా బి. సుకుమార్,మొల్లి శ్రీనివాస్ యాదవ్‌లు



**కాకినాడ,జులై 30(ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఎం.పి. ఏ.)కాకినాడ జిల్లా కన్వీనర్ గా రాయవరపు ప్రభాకర్ రావు, కో కన్వీనర్లుగా బి సుకుమార్, మొల్లి శ్రీనివాస్ యాదవ్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ ప్రకటించారు. మంగళవారం స్థానిక ఆర్ ,బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక గత ప్రభుత్వాల హయాంలో జర్నలిస్టులకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు.అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డు పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వాకింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలి స్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధ రించాలని ఆయన డిమాండు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారాధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20. సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును జర్నలిస్టులకు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఎం.పి. ఏ.కాకినాడ జిల్లాకన్వీనర్ గా నియమితులైన రాయవరపు ప్రభాకర్ నేతృత్వంలో కో ం కన్వీనర్ లు బి.సుకుమార్,శ్రీనివాస్ యాదవ్ లు కాకినాడ జిల్లాలో సభ్య త్వం పూర్తి చేసుకుని ఏపీ.ఎంపి. ఏ.రాష్ట్ర నాయకులు బి.రమేష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోని,దేవు మహేశ్వర రావు,కె వి వి. సుబ్బారావు,మద్రా చిట్టిబాబు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన

**న్యూఢిల్లీ,జూలై 30** : వయనాడ్‌లో విషాదంలోపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దాదాపు 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయార న్నారు. అదనపు పరిహారం అందించాలని కోరారు. వయనాడ్ విషాదం నేడు పార్లమెంట్‌లోని లోక్‌సభలో చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడుతూ వయనాడ్‌లో పలుమార్లు కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు దాదాపు 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండకై గ్రామంలో నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో నేను చర్చించాను. అంతేకాదు.. బాధితులకు తక్షణమే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలన్నారు. వయనాడ్, పశ్చిమ కనుమల్లో గత కొన్నేళ్లుగా చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటువంటి ఘటనలు మన దేశంలో పెరిగిపోయాయి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యవరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వయనాడ్‌లో కొండచరియలు, బురద విరుచుకుపడిన ఘటనలో ఇప్పటి వరకు 63 మరణించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకరిని రక్షించాయి. ఈ బృందాలు బాధితులను నదిపై నుంచి తరలిస్తున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ అత్యవసర సమావేశం నిర్వహించారు.

# వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

**న్యూఢిల్లీ, జూలై 30** : కేరళలోని వయనాడ్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలకు మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళ వారం తెల్లవారుజామున కొండ చరియలు విరిగిపడటంతో 70మంది వరకు మంది జలసమాధి అయ్యారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందిం చారు. ఈ మేరకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పనరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితి, అక్కడ సాగుతున్న సహాయకచర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కేంద్రం నుంచి అన్నివిధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది.

# సర్వే రాళ్లపై బొమ్మలా..

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. సమాధి రాళ్లపై ఫొటో వేసుకున్నట్లు సర్వే రాళ్లపై వేయించారని ఎద్దేవా చేశారు. రైతుల పొలాల్లో దిష్టిబొమ్మ పెట్టడానికి ఒప్పుకొంటారని.. పొలం హక్కు పుస్తకాలపై దిష్టిబొమ్మ పెడితే ఊరు కోరని చెప్పారు. ప్రజల సొమ్ము రూ.650 కోట్లతో సర్వే రాళ్లపై బొమ్మలు వేయిస్తారా? అని ప్రశ్నిం చారు. పబ్లిసిటీ స్టంట్లు చేసినందుకే జగన్‌ను ప్రజలు ఇంటికి పంపారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# జగన్‌కు ప్రతిపక్ష హోదాపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

కోరుతూ వైసీపీ అధినేత జగన్ ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శులకు లేఖలు రాశారు. అయినా స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. ఇవాళ జగన్ పిటిషన్ విచారణకు రావడంతో హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది.అసెంబ్లీ ఎన్నికల ఫలి తాల తర్వాత 11 సీట్లే వచ్చిన వైసీపీకి ప్రతిపక్ష హెూదా, జగన్‌కు విపక్ష నేత హెూదా ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్న నేపథ్యంలో ఆయన స్పీకర్‌కు లేఖ రాశారు. ఇందులో ఆయన గతంలో 10 శాతం సభ్యులు కూడా లేకపోయినా పలువురు విపక్ష పార్టీల నేతలకు ఆ హెూదా ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం మాత్రం అది స్పీకర్ విచక్షణ మేరకే ఇచ్చారని గుర్తుచేసింది. దీంతో జగన్ చేసేది లేక హైకోర్టును ఆశ్రయించారు.

# వైసిపి పాలనలో భూమాయ

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ నేతలు కబ్జా చేశారని విమర్శించారు. దేవాలయ, మఠం, ప్రభుత్వ భూముల దోపిడీ జరిగిందని మండిపడ్డారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం 14 మండలాల్లో భూ అక్రమాలకు పాల్పడిందన్నారు. వైసీపీ నేతలు భూ అక్రమాల పై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించిందని చెప్పారు. మంగళవారం నాడు మంత్రి రాం ప్రసాద్ రెడ్డి సచివాలయంలో తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణ కు ఆదేశించారని తెలిపారు. పెద్ద ఎత్తున 22ఏ భూముల రికార్డులు మదనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ధ్వసం చేశారని అన్నారు. పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అక్రమాలు బయటపడతాయని రికార్డ్స్ కాల్చివేశారని చెప్పారు. అనేకమంది అధికారులు ఈ కుట్ర వెనుక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోసం పనిచేశారన్నారు. ఆ అధికారులే భూ రికార్డుల కాల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డులను కాల్చివేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు. అనేకమంది బాధితులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ భూ దోపిడీ పైన ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. ప్రజలను బయపెట్టి పెద్దిరెడ్డి పెద్దఎత్తున దోపిడీ చేశారన్నారు. రూ.40 వేల కోట్లు భూ అక్రమాలు గత ప్రభుత్వం హయాంలో జరిగాయని స్పష్టం చేశారు. భద్రత కోసం కూడా పెద్దిరెడ్డి కుటుంబం చిల్లర రాజకీయాలు చేస్తుందని ధ్వజమెత్తారు. కావాలనే దాడుల సృష్టించుకొని , పోలీసుల వైఫల్యం పేరుతో డ్రామా ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. పరదల ముఖ్యమంత్రి పాలన పోయి.. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని ఉద్ఘాటించారు. 60 రోజులు నుంచి రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు.

# గడువు పెంచడం లేదు!

(మొదటిపేజీ తరువాయి)

వీలున్నప్పటికీ.. పాత విధానం ఎంచుకునే వారు మాత్రం ప్రయోజనాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఎవరైతే పాత పన్ను విధానంలో ఐటీఆర్ ఫైల్ చేయాలనుకుంటున్నారో పెనాల్టీ చెల్లించడంతో పాటు అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అవసరం లేని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జులై 31లోపు ఐటీఆర్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. అందులో కొత్త పన్ను విధానమే డిఫాల్ట్‌గా ఉంటుంది. గడువులోపు ఐటీఆర్ దాఖలు చేస్తే ఏది ప్రయోజనకరమైతే ఆ విధానానికి మారే అవకాశం ఉంటుంది. నిర్దేశిత గడువు దాటిన తర్వాత కొత్త పన్ను విధానం మాత్రమే అమల్లో ఉంటుందని ఐటీఆర్ వెబ్‌సైట్ పేర్కొంటోంది. అంటే పాత పన్ను విధానం ఎంచుకునే ఆప్షన్ ఉండబోదు. డెడ్‌లైన్ ముగిశాక బిలేటెడ్ ఐటీఆర్‌ను కేవలం కొత్త పన్ను విధానంలో మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పాత పన్ను విధానంలో మినహాయింపులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ట్యాక్స్‌పేయర్లు కోల్పోతారు. దానివల్ల కొత్త పన్ను విధానం కింద అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. మరోవైపు ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇప్పటికీ చిన్న చిన్న సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు పెంచే ఉద్దేశమేదీ లేదని ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది.

# శ్రీశైలంలోకి భారీగా వరదనీరు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సుందర దృశ్యాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తున్నారు. శ్రీశైలం జలాశయం స్పిల్ వే ద్వారా 1.35 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.7 అడుగులు ఉంది. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 202.9 టీఎంసీలుగా నమోదైంది.

# గన్నవరంలో వైసిపి కార్యకర్తల హంగామా..

(మొదటిపేజీ తరువాయి)

జగన్‌కు భారీ స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి జగన్ తాడేపల్లి నివాసానికి వెళ్లనున్నారు. అయితే, గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో జగన్ కోసం వచ్చిన కార్యకర్తలు పోలీసులపై అత్యుత్సాహం ప్రదర్శించారు.జగన్ సెక్యూరిటీగా వచ్చిన గన్నవరం ఎస్ఐను తోసేశారు. ఎస్ఐ భుజం మీద చేయి వేసి జగన్ కార్యకర్తలు గొడవకు దిగారు. పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్ సమక్షంలోనే ఈ తతంగం జరిగింది. పోలీసులపై దాడికి దిగిన వ్యక్తులను అదుపులోకి తీసుకునేందుకు గన్నవరం పోలీసులు ప్రయత్నించారు. పోలీసులను నెట్టి జగన్ కాన్వాయ్ వెంట వేరే కారులో వైసీపీ కార్యకర్తలు పరారయ్యారు. అయితే, వారం రోజులపాటు జగన్ బెంగళూరులో ఉన్న విషయం తెలిసిందే. జగన్ బెంగళూరు వెళ్లే ముందు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాలని ప్లాన్ చేసుకున్నారు. పార్టీ నాయకులు, ప్రజలను కలిసేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. కానీ సడన్‌గా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకుని జగన్ బెంగళూరు వెళ్లారు.మను కలవకుండా బెంగళూరు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని వైసీపీ నేతలు కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా జగన్ పాల్గొనలేదు. గత నెల 24న కూడా ఆయన సతీసమేతంగా బెంగళూరు వెళ్లారు. ఈ నెల 2న తిరిగి తాడేపల్లి ప్యాలెస్ చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరపరాజయం, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడం జగన్‌ను తీవ్ర నిరాశా నిస్పృహలకు గురిచేసిందని.. ఓటమి బాధ నుంచి బయటపడలేకపోతున్నారని వైసీపీ వర్గాలే అంటున్నాయి.

# బాధితులకు అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)



పూయించారు. అలాగే రాష్ట్ర ప్రజల సమస్యలు అన్నీ పరిష్కరించి వారి ఇళ్లలో సంతోషాలను నింపేందుకు.. వెను వెంటనే రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి గ్రీవెన్స్ ను ఏర్పాటు చేశారు. గత భూతాల పాలనలో బతుకులు అగమ్యగోచరంగా మారి నోరు కూడా మెదపలేని దుస్థిలో ఉన్న జనం.. ఆ నాటి రాక్షస పాలనలో అయిన గాయాలకు నేడు ప్రజా ప్రభుత్వంలో న్యాయం, సాయం పొందేందుకు క్యూ కడుతున్నారు. నాడు గోడు చెప్పుకోవడానికి వినే నాయకుడే లేక... గుండెల్లో దాగిన బాధను నేడు బయట పెట్టేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వినుతుల కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఈ వినతుల స్వీకరణలో భాగంగా నేడు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్‌రావులు అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.పేదల డొక్కలతో ఆడుకున్న జగన్ పాలనలో అడుగడుగునా బాధితులే ఉన్నారు. ప్రజల సొమ్ములతో ప్యాలెస్ కట్టుకుని కులికేందుకు యత్నించిన జగన్... పేదల గూడు సంగతి పట్టించుకోలేదు. భయంకరమైన గుంతల రోడ్లపై ప్రజల ప్రాణాలు పోతున్నా రోడ్ల సంగతి ఒక్కరోజు కూడా పట్టించుకోలేదు. గ్రామాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా... రవాణా సంగతిని పట్టించుకోలేదు. పింఛన్ పెంచుతానని పింఛన్ దారులను మోసం చేయడమే కాక.. ఉన్న పింఛన్ లను కూడా ఊడగొట్టారు.. పింఛన్ దారులకు తీవ్ర అన్యాయం చేశారు. సకాలంలో విద్యార్థులు ఫీజుల కట్టకపోవడంతో ఫీజులు కట్టుకోలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దివ్యాంగులు, నిరుద్యోగులను గాలికొదిలేశారు. ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. ప్రజలను అనగదొక్కడం అక్రమ కేసులు పెట్టడం తప్పా గత పాలకులు చేసింది ఏమీ లేదు. దీంతో నేడు గ్రీవెన్స్ కు ఆయా బాధితులు పోటెత్తారు.

# జార్ఖండ్‌లో పట్టాలు తప్పిన హౌరా

**రాంచీ,జూలై 30** : జార్ఖండ్‌లోని సెరైకెలా-ఖార్వాన్ జిల్లాలో మంగళవారం తెలవారుజామున హౌరా-ముంబై మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పడంతో ఇద్దరు ప్రయాణికులు మరణించగా మరో 20 మంది గాయపడ్డారు. ఆగ్నేయ రైల్వేలోని చక్రధర్‌పూర్ డివిజన్ పరిధిలోకి వచ్చే బారాబంబూ సమీపంలో తెల్లవారుజామున 3.45 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జంషెడ్‌పూర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. సమీపంలోనే మరో గూడ్సు రైలు కూడా పట్టాలు తప్పిందని, అయితే ఈ రెండు ప్రమాదాలు ఒకేసారి జరిగిందీ లేనిదీ తెలియరాలేదని ఆగ్నేయ రైల్వే అధికార ప్రతినిధి ఓం ప్రకాష్ చరణ్ విలేకరులకు తెలిపారు. హౌరా-ముంబై మెయిల్ ప్రమాదంపై దర్యాప్తునకు రైల్వే ఆదేశించినట్లు ఆయన చెప్పారు. బారాబంబూ సమీపంలో హౌరా-ముంబై మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారని పశ్చిమ సింగ్‌భం డిప్యూటీ కమిషనర్ కుల్దీప్ చౌదరి ప్రమాద స్థలి వద్ద విలేకరులకు తెలిపారు. హౌరా-ముంబై మెయిల్ ఆగి ఉన్న గూడ్సు రైలును ఢీకొందని ఆయన వెల్లడించారు. క్షతగాత్రులకు బారాబంబూలో ప్రాథమిక చికిత్స అందచేసి మెరుగైన చికిత్స కోసం చక్రధర్‌పూర్‌కు తరలించినట్లు రైల్వే అధికారి ఒకరు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను రైల్వే శాఖ ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 1 లక్ష చొప్పున పరిహారాన్ని ప్రకటించినట్లు చక్రధర్‌పూర్ సీనియర్ డిసిఎం తెలిపారు. సహాయక చర్యలు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

# సీబీఐకి అప్పగించమని జీవో ఇచ్చారుగానీ..ముందుకు తీసుకువెళ్లలేదు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం అందించిన సుగాలీ ప్రీతి తల్లి పార్వతి**



**అమరావతి, జూలై 30 (ఆంధ్రపత్రిక):** 'మా అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబీఐ వరకూ కేసు వెళ్లలేదు' అని సుగాలీ ప్రీతి శ్రీమతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రం అందించారు. మంగళవారం సాయంత్రం మంగళగిరిలో పవన్ కళ్యాణ్‌ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి పార్వతి పోరాడుతూనే ఉన్నారనీ, ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు.

# గిరిజనులకు వైద్యం అందాలి

(మొదటిపేజీ తరువాయి)



ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమశాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో ఉన్న పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రధాన్యత శాఖగా చూసిందని అధికారులు వెల్లడించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చెప్పారు. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై సీఎం సమీక్ష జరిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

# మహిళలకు భద్రత కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)




లేవని చెప్పారు. ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉందని తెలిపారు. ఈ ఐదు జిల్లాలో గంజాయి నియంత్రణకు కృషి చేస్తున్నామని వివరించారు. ఏజెన్సీలో గంజాయి పంట మీద సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని అన్నారు. గంజాయి నివారణపై మంత్రివర్గ ఉప సంఘం నియమించినట్లు గుర్తుచేశారు. హోం మంత్రి, విద్యా శాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రితో కలిసి ఈ ఉపసంఘం పనిచేస్తోందని వివరించారు. గంజాయి వివరాలు ఇస్తే వారికి బహుమతి ఇస్తామని ప్రకటించారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి అనిత వెల్లడించారు. విశాఖపట్నం నుంచి అన్ని జిల్లా ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో మహీంద్రా వాహన తయారీ సంస్థ పోలీసులను బ్లాక్‌లో పెట్టిందని గుర్తుచేశారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో సరెండర్ సెలవులు ఇవ్వకుండా చేశారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో సరెండర్ లివులు నిధులిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం నాడు విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో చివరికి పోలీసుల భద్రత కోసం పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం ఏపీనే అని చెప్పారు. వైసీపీ హయాంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టం లేక, కట్టడం మానేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో సోషల్ మీడియా మీద దృష్టి పెడతామని మంత్రి అనిత పేర్కొన్నారు. మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం అమలు అవుతోందని స్పష్టం చేశారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలను గుర్తించి వాటి మీద పోలీసు దృష్టి పెట్టామని చెప్పారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు పోలీసు శాఖ వద్ద లేవని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో అధునాతన పరికరాలు, వాహనాల నిర్వహణ సరిగా లేదని మండిపడ్డారు.

# వయనాడ్ విలయం

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. సుమారు 116 మందిదాకా గాయపడ్డారు. వారు మెప్పడిలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు స్థానిక అధికారలు వెల్లడించారు. ఇక పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారంతా శిథిలాల కింది నుంచే తమ ఆత్మీయులకు ఫోన్ చేసి తమను కాపాడండి అంటూ విలపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను స్థానిక మీడియా టీవీల్లో ప్రసారం చేస్తోంది.మెప్పడి, ముందక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముందక్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారుజామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశించింది. వరద నీరు, బురదతో నిండిపో యాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రెస్క్యూ ఆపరేషన్స్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక బృందం, జాతీయ విపత్తు స్పందన దళాలు, ఆర్మీ వర్షంలోనే సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. సుమారు 225 మంది సైనిక సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ 220 మందిని అధికా రులు రక్షించి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వయనాడ్ విల యానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. ముంద క్కాయిలో ఉన్న ఓ మదరసాలో 150 మంది చిక్కుకున్నారు. 4 గంటల్లోనే మూడుసార్లు కొండ చరియలు విరిగిపడడంతో.. బ్రిడ్జ్‌లు కొట్టుకుపోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

# పెన్షన్ల జాప్యంపై సుప్రీం ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

# విపక్షాలది తప్పుడు ప్రచారం..

**న్యూఢిల్లీ,జూలై 30** : బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్‌పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు. గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడించారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువసామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు.



# 1 నుంచే ఫించన్లు

- ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని 1వతేదీ ఉ.6గం.లకే ప్రారంభించాలి
- ఆగస్టు నెలకు 64.82లక్షల ఫించన్లకు రూ.2737.41 కోట్లు విడుదల
- 1న 96 శాతం పంపిణీ, 2న నూరు శాతం ఫించన్ల పంపిణీ పూర్తి చేయాలి
- ఫించన్ల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్లు పాల్గొనాలి
- ఫించన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించండి
- గత నెలలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**అమరావతి,జూలై 30 (ఆంధ్రపత్రిక):**ఆగస్టు 1వ తేదీన ఉదయం 6గం.లకే ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్ట డంతో పాటు 1వతేదీనే 96శాతం పైగా ఫించన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమా వేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెలకు సంబంధించి 64 లక్షల 82 వేల 52 వివిధ రకాల ఫించన్ల పంపిణీకి రూ.2737.41 కోట్లను విడుదల చేయడం జరిగిందని ఈమొత్తాన్నిబుధవారం మధ్యాహ్నం లోగా డ్రా చేసేందుకు ఎల్డియంలతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది 1వతేదీ ఇంటింటా వెళ్ళి 96 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని,2వతేదీన నూరు శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు.ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఫించన్ల పంపిణీకి సంబంధి ంచి జూలై నెలలో పశ్చిమ గోదావరి,కడప,అనంతపురం జిల్లాల్లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. ఆసంఘటనలకు సంబంధించి బాధ్యులపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుండి సస్పెండ్ చేసినందున తదపురి క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకో వాలని స్పష్టం చేశారు.

ఫించన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిఎస్ స్పష్టం చేశారు. వర్చువ ల్‌గా పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్ల పంపిణీకి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే జిల్లా కలక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. జూలై మాసంలో ఫించన్ల పంపిణీకి సంబంధించి సర్వర్ డౌన్ కావడంతో ఆధార్ అథంటికేషన్లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వాటిని అధికమించేందుకు యుఐడిఎఐ అధికారుల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈసమావేశంలో సెర్ప్ సిఇఓ జి.వీరపాండ్యన్,ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలక్టర్లు, డిఆర్డిఏ పిడిలు తదితరులు పాల్గొన్నారు.

చవక ధరల దుకాణాల వృద్ధి, స్థాయి పెంపుపై పార్లమెంటులో

# మాగుంట ప్రశ్న



**ఒంగోలు, జూలై 28 (ఆంధ్రపత్రిక):** దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చవక ధరల దుకాణాల ఆర్థిక స్థోమత మరియు సాంకేతిక పురోగ తి సాధించుటపై సర్వే, సి.సి.టి.వి. కెమేరాలు-ఆటోమాటిక్ తూనికలు-సమాచార బోర్డులు ఏర్పాటు కాబడిన దుకాణాలు సంఖ్య మరియు ఆర్థిక స్థోమతు కల్పించబడిన దుకాణాలు గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరి యు ప్రజాపంపిణీ శాఖ సహాయక మంత్రి, నిముబె న్ జయంతి భాయ్ బంభానియ సమాదానమి స్తూ-దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి భాధ్యతపై నిర్వహిస్తాయని, సేకరణ, నిల్వ, రవాణా మరియు రాష్ట్రాలకు కేటాయింపు మొదలగు చర్యలపై భారత ఆహార సంస్థ భాధ్యత తీసుకుంటున్నదని మరియు లైసెన్సులు, అర్హతగల లబ్దిదారుల గుర్తింపు, రేషన్ కార్డుల భీమా, ఆధార సీడింగ్ మొదలగు అన్ని నిర్వహణ భాధ్యతలను రాష్ట్రాలు తీసుకున్నాయని తెలిపారు. పి.యం. ముద్ర యోజన పథకం క్రింద దేశం మొత్తంలో 24-11-2023 నాటికి ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా 1,15,803 అప్పులను చవక ధరల దుకాణాల డీలర్లకు కల్పించబడగా, ఆంధ్రప్రదేశ్‌లో 14,136 అప్పులు కల్పించాబడ్డాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 29,872 చవక ధరల దుకాణాలను ఇ-పిఒఎస్ పరికరంతో ఆటోమాటిక్ తూనికలను కలపడం జరిగిందని తెలిపారు. చవక ధరల దుకాణాల సామర్థ్యం మెరుగుపరచుటకు ప్రస్తుతం హైదరాబాద్, ఘజియాబాద్, జైపూర్ మరియు అహ్మదాబాద్ పట్టణాలలోని 60 షాపులతో పైలట్ ఆధ్య యనం నిర్వహించబడుచున్నదని, దీని క్రింద మూలధనాన్ని డీలర్లకు అందజే సి ప్రజా పంపిణీకి సంబం ధం కాని వస్తువులను టోకుగా అమ్ముకొనే వీలుకలుగునని మరియు షాపుల డీలర్లకు క్రొత్త నైపుణ్యాల అభివృద్ధి చేయుటకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను రోపొందించేదానికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అన్వేషణలు జరుపుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ

ప్రకృతి కూడా ఆశీర్వదిస్తోంది : మంత్రి నిమ్మల



**ఏలూరు, జూలై30 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని ప్రజలు ఎంత బాగా ఆశీర్వదించారో రాష్ట్రాన్ని కూడా ప్రకృతి అదే విధంగా దీవిస్తోందని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ఏపీలో జలకళ సంతరించుకుందని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నదులు, జలాశయాలు నిండుకుండలా మారా యని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..' భారీగా కురిసిన వర్షాల నేపథ్యంలో శ్రీశైలం డ్యాం ఐదు గేట్లు ఎత్తి 1.35లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నాం. నాగార్జునసాగర్ పూర్తి సామర్థ్యం 312క్యూసెక్కులకు గాను 140క్యూసెక్కుల నీరు డ్యాంలోకి చేరింది. రాయలసీమ ప్రాంతానికి తాగు, సాగునీరు అవసరాలు తీర్చే విధంగా పోతిరెడ్డి, వెలుగోడు, ఆల్మట్టి డ్యాంలు నిండాయి. హంద్రీనీవా, తుంగభద్రా నుంచి పెద్దఎత్తున వర్షపు నీరు జలాశయాలకు చేరుతోంది.

హంద్రీనీవా ప్రాజెక్టు నిర్వాహక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారం రోజుల క్రితమే గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని స్పష్టమై న ఆదేశాలు ఇచ్చినా వారు స్పందించలేదు. ఆ అధికారుల్లో గత వైసీపీ ప్రభుత్వ పాలన వాసన పోలేదు. వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసు కుంటాం' అని అన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాగునీటి కష్టాలు

మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**విజయవాడ, జూలై 30 (ఆంధ్రపత్రిక):**వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగునీటి కష్టాలు వచ్చాయని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఐదేళ్లలో కాల్వల్లో పారెడు మట్టి కూడా తీయలేకపోయారని మండిపడ్డారు. కాల్వల మరమ్మతులు చేయకుండా బిల్లులు చేసుకున్నారని విమర్శించారు. మంగళవారం నాడు నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... పట్టిసీమ పంపులను పక్కన పడేయాలని చూశారని విమర్శించారు. 40 టిఎంసిల నీరు నిలబెట్టగలిగే పులిచింతలలో 0.8 లెవల్‌కు పడేశారన్నారు. సాగర్, శ్రీశైలంలో నీళ్లు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. కూటమి అధికారంలోకి వచ్చాక పులిచింతలను మళ్లీ అందుబాటులోకి తెచ్చామని ఉద్ఘాటించారు. 21 పంపుల ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించామని వివరించారు. వ్యవసాయానికి 10వేల క్యూసెక్కుల సాగునీరు అవసరం ఉందని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజ్ దగ్గర 5వేల క్యూసెక్కుల నీళ్లే ఉన్నాయన్నారు. 10వేల క్యూసెక్కుల నీళ్లు కావాలంటే పై నుంచి నీళ్లు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి కేఆర్ఎంబీ నుంచి 10వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చేలా కృషి చేస్తామని మాటిచ్చారు. ఇంకా 4వేల కేసుల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రూ.480 కోట్లు రావల్సి ఉండగా ఒక్క కృష్ణాజిల్లాలోనే రూ.45కోట్లు రావల్సి ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే బిల్లులు విడుదలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



# ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- క్రమశిక్షణతో కష్టపడి కెరీర్ పరంగా ఎదగాలి
- ఆత్మవిశ్వాసంతో అడుగేసి అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- మనల్ని మనం కాపాడుకుంటూ మన చుట్టూ ఉన్నవారిని కాపాడుకుందాం
- మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.సృజన

**విజయవాడ, జూలై 30 (ఆంధ్రపత్రిక):**అమ్మాయిలు ఆత్మవిశ్వాసం తో అడుగేసి క్రమశిక్షణతో కష్టపడి కెరీర్ పరంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో మేరీస్ స్టెల్లా కాలేజీ మహిళా సాధికారత సెల్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సృజన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా తీవ్ర నేరమని, నేరాల కు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మాన వ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో, ఆరోగ్య కర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కష్టపడకుండా ఏదీ రాదని.. ఒకవేళ వచ్చిందంటే దాంతో పాటు ప్రమాదమూ పొంచిఉందన్న వాస్తవాన్ని గుర్తించాల న్నారు. సమస్యను గుర్తించి.. దాన్ని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఎలా ఉండాలనే విషయంపై జాగృతం చేసేందుకు ఇలాంటి కార్యక్ర మాలు దోహదం చేస్తాయన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగి తమ కాళ్లపై తాము నిలబ డుతూ ఆర్థిక సాధికారత సాధించి పది మందికి ఆదర్శంగా నిలవాల న్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ బయట నుంచి అనుకో కుండా ప్రమాదాలు వస్తాయని.. వాటిని గుర్తించి, ఎదుర్కొని సురక్షి త మార్గంలో పయనించి మన జీవితాల్ని భద్రమైన మార్గం వైపు నడిపించుకోవాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మేరీస్ స్టెల్లా కళాశాల, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్‌కు అభినం దనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. బాల్యం అమూల్యం, బాలల రక్షణ మనందరి బాధ్యత అని గుర్తుచేస్తూ అమ్మాయిలు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలపై జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి జి.ఉమా దేవి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బీవీఎస్ కోటేశ్వరరావు, మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్ తదితరులు మార్గనిర్దేశనం చేశారు. మానవ అక్రమ రవాణా వ్యతిరే క దినోత్సవ ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. చైల్డ్ లైన్ (1098), డయల్ 100/112 (పోలీస్), ఉమెన్ హెల్ప్‌లైన్ (181)పైనా అవగా హన కల్పించారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమ వుతామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా.సిస్టర్ రేఖ, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా.వీఎన్ మంగాదేవి, దిశ మహిళా పోలీస్ స్టేషన్ అధికారి అనూష, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవా రమేష్, తదితరులు హాజరయ్యారు.

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు

# ఊరట

- గత ప్రభుత్వ కేసులపై విచారణ నిలిపివేత



**అమరావతి, జూలై 30 (ఆంధ్రపత్రిక):**జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ కేసు పెట్టింది అయితే ఈ కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ తరపు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. దీంతో విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోదైన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.

నకిలీ హాలోగ్రామ్‌లతో మద్యం

# సరఫరా

నిబంధనలకు విరుద్ధంగా మద్యం

విజిలెన్స్ విచారణలో వెల్లడి



**అమరావతి,జూల్కై 30 (ఆంధ్రపత్రిక):**ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ నిర్వాకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ హెూలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం సరఫరా జరిగినట్టు అనుమాని స్తున్నారు. డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు మద్యం బాటిళ్లను తరలించినట్టు తెలుస్తోంది. ఏడాదికి 13.68 లక్షల మద్యం, బీరు బాటిళ్లకు హెూలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలోనూ గోల్ మాల్ చేశారని విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. హెూలో గ్రామ్ పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లకు వేసే హెూలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్టు విచారణలో వెల్లడ్కొంది. ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్లు లేకుండానే ఆయ కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి టెండర్లు ఇచ్చేసినట్టు విచారణలో తేటతెల్లమైంది. జీఎస్టీ లావాదేవీల సమాచారం, గతంలో చేసిన వ్యాపారం వివరాలు లేకుండానే టెండర్లు కట్టబెట్టేసినట్టు విచారణలో స్పష్టమైంది. హెూలో గ్రామ్ టెండర్లకు సంబంధించిన కీలక సమాచారం గల్లంత్కైనట్టు విచారణలో వెల్లడిరచారు. టెండర్ల ఖరారు ప్రక్రియలో సాంకేతిక కమిటీ నివేదికపై అధీకృత సంతకాలు లేనట్టు విజిలెన్సు అధికారులు గుర్తించారు. సాంకేతిక కమిటీ సమావేశం మినిట్స్ కూడా గల్లంతైనట్టు గుర్తించారు.



# ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే ఇసుక రవాణా

- జాయింట్ కలెక్టర్ నిధి మీనా..

**విజయవాడ, జూలై 30 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని వాహనదారులు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు రవాణా చేసి ఇసుకను రవాణా చేసి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలన్న ఆశయంతో భాగస్వా ములు కావాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు. ఇసుక రవాణా రేట్ల నిర్ధారణపై ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతిని ధులు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లతో జాయింట్ కలెక్టర్ నిధి మీనా మంగళవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరం నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కీసర, మొగల్తూరు, అల్లూరుపాడు, కొడవటికల్లు, మగాల్లు, అనుమంచిపల్లి తదితర ఆరు డిపోల ద్వారా ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేసే ఉచిత ఇసుక విధానానికి తోడ్పాటునందిస్తూ ప్రభుత్వం నిర్దేశిరచిన రేట్లకు ప్రజలకు ఇసుకను రవాణా చేసేందుకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలిపారు. ఇసుక రవాణాకు సంబంధించి వాహనదారులు మైలేజి, డీజిల్, టోల్ గేట్స్, ఇతర అన్ని ఖర్చులతో కలిపి ట్రాక్టర్ ద్వారా ఒక యూనిట్ ఇసుకను రవాణా చేసేందుకు పది కిలోమీటర్లలోపు 800 రూ.పది కిలోమీటర్ల నుండి 20 కిలోమీటర్లు రూ. 1500, 20 కిలోమీటర్ల పై బడిన ప్రతి కిలోమీటరుకు టన్నుకు 50 రూపాయ లు వసులు చేయాలన్నారు. 6 టైర్స్ లారీ ద్వారా రెండు యూనిట్ల ఇసుకను పది కిలోమీటర్ల లోపు 1500 రూపాయలు, పది కిలోమీ టర్ల నుండి 20 కిలోమీటర్ల లోపు 2300 రూ.20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 80 రూపాయలు వసూలు చేయాలన్నారు. 10 టైర్స్ లారీ ద్వారా 4 యూనిట్లు ఇసుకను సరఫరా చేసేందుకు పది కిలోమీటర్ల లోపు రూ.2000, పది నుండి 20 కిలోమీటర్ల లోపు రూ.3000, 20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 100 రూపాయలు చేయాలని, 12 టైర్స్ వాహనం ద్వారా 5 యూనిట్లు ఇసుక రవాణకు 10 కిలోమీటర్ల లోపు రూ. 2500, పది కిలోమీటర్లు దాటి 20 కిలోమీటర్ల లోపు 3600 రూపాయలు 20 కిలోమీటర్లు పైబడిన ప్రతి కిలోమీటరుకు టన్నుకు 110 రూపాయలు చొప్పున రవాణా చార్జీల కింద వాహన దారులు వసూలు చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు ఇసుక రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన రేట్లకు విరుద్ధంగా అధిక రేట్లు వసూలుచేసే వాహనదారులపై రవా ణా శాఖ అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరు గుతుందని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. సమావే శంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ఎం.పురేంద్ర, మైన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ది.కృష్ణా సాండ్ లారీ ఓనర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, విజయవాడ అర్బన్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటేశ్వరావు, భూగర్భగను లు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com